ప్రజాశక్తి

బుధవారం 02 జూలై 2025

8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా





త్వరలో ఎ.కొండూరుకు కృష్ణా జలాలు : కలెక్టర్

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ప్రజా సేవలో ఎన్‌టీఆర్ జిల్లా ఎప్పుడూ ముందుంటుందని.. ప్రభుత్వ వినూత్న విధానాల బాటలోనే జిల్లా పయనిస్తోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ ఎ.కొండూరులో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనుల పూర్తికి అధికారులకు ఆదేశాలిచ్చారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ అమలవుతోందని, ఇందులో భాగంగా కిడ్నీ బాధిత తండాలకు కృష్ణా జలాలు ఇచ్చే ప్రాజెక్టును ప్రాధాన్యతగా చేపట్టామన్నారు. మరో నెలన్నర రోజుల్లో పనులు పూర్తయి, తాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రధాన పైపులైను పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఎ.కొండూరు, తిరువూరు నియోజకవర్గ ప్రాంతాలకు స్వచ్ఛమైన జలాలు అందించనున్నట్లు తెలిపారు. మిగిలిన ప్రాంతాలను వాటర్ గ్రిడ్‌లో కవర్ చేస్తామన్నారు.



ప్రజాశక్తి డాక్టర్స్ డే ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి డాక్టర్స్ డే ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రజాశక్తి ప్రచురించిన డాక్టర్స్ డే ప్రత్యేక సంచికను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం ఆవిష్కరించారు. విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో గల ఛాంబర్లో ఈ కార్యక్రమం జరిగింది. వైద్య, ఆరోగ్య రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఈ రంగంలో ప్రభుత్వాల విధానాలు, రోగులకు వస్తున్న వ్యాధులు – వైద్య చికిత్సలు, పరిష్కార మార్గాలు వంటి అనేక అంశాలతో డాక్టర్స్ డే ప్రత్యేక సంచికను తీసుకువచ్చిన ప్రజాశక్తిని కలెక్టర్ లక్ష్మీశ అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రజాశక్తి ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం.బి.నాథన్, ఎన్‌టిఆర్ జిల్లా బాధ్యులు డి.యోహాన్, విలేకరులు పి.వెంకటేశ్వరరావు, వి.హెచ్.రాజు, నరేంద్ర కుమార్, సిబ్బంది ఎస్.రమణరావు, సిహెచ్.శ్రీకాంత్, టి.నరేష్, ఎ.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

భూ యజమానుల్లో తర్జన భర్జన

● పాత ప్యాకేజీతో మలివిడత భూ సమీకరణ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర రాజధాని అమరావతిలో రెండో విడత భూ సమీకరణ పథకం –2025కి ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలతో నోటిఫికేషన్ విడుదల చేసింది. మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 2015లో రాజధాని అమరావతిలో ప్రారంభమైన భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు ఇచ్చిన ప్యాకేజీని మలి విడతలో కూడా అమలు చేయనున్నారు. రాజధాని నిర్మాణంలో భాగంగా భూములు ఇచ్చే రైతులకు ఒనగూరు ప్రయోజనాలు వివరిస్తూ ఈ నోటికేషన్ విడుదల చేశారు. 2015లో మొదటి విడత భూములు అప్పగించిన రైతులకు అందించిన ప్యాకేజీని రెండో విడతలో కూడా కొనసాగించారు. అయితే అప్పటి భూముల ధరలకు ప్రస్తుత భూముల ధరలకు, భారీ వ్యత్యాసాలు ఉన్నాయని రైతులు వాదిస్తున్నారు. 2015లో రాజధానిలోని 29 గ్రామాల్లో భూముల ధరలు అతి తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు రాజధాని పరిసర గ్రామాలు, మండలాల్లో భారీగా ధరలు పెరిగాయని రైతులు చెబుతున్నారు. అందువల్ల ప్యాకేజి పెంచితేనే భూములు ఇస్తామని రైతులు అధికారుల వద్ద వ్యాఖ్యానాలు చేస్తున్నారు. అలాగే 2015లో మెట్ట భూములకు ఏడాదికి కౌలు ఎకరాకు రూ.30 వేలు, మాగాణి భూములకు రూ.50 వేలు కేటాయించారు. ఈసారి కూడా కౌలు యథాతథంగా కొనసాగించారు. ఏడాదికి 10 శాతం పెంచుతారు. సొంత పట్టాకలిగిన మెట్ట, మాగాణి భూములకు ఎకరానికి నివాసయోగ్యమైన భూమి వెయ్యి గజాలు రిటర్నబుల్ ప్యాకేజీలో కేటాయిస్తారు. అలాగే వాణిజ్యపరమైన ప్లాట్లకు సంబంధించి మెట్టభూములకు 250 ఎకరాలు, మాగాణి భూములకు 450 గజాలు కేటాయిస్తారు. అసైన్డు భూములకు సంబంధించి ఒకటి నుంచి రెండు కేటగిరిల వరకు సాధారణ పట్టా భూములకు అందించే ప్యాకేజిని అందిస్తారు. మూడు, నాలుగో కేటగిరి నుంచి మెట్ట, మాగాణి భూములకు రిటర్నబుల్ ప్లాట్లు నివాసం 800 గజాలు కేటాయిస్తారు. వాణిజ్యపరంగా మెట్టకు 100 గజాలు, మాగాణికి 200 గజాలు తిరిగిస్తారు. ల్యాండ్ పూలింగ్ పథకంలో న్యాయపరమైన ఉన్న కేసుల్లో ఉన్న భూములను మినహాయిస్తారు. వ్యవసాయ సంబంధిత పనుల ద్వారా ఆదాయాన్ని కోల్పోయిన భూమిలేని పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలానికి ప్రతి కుటుంబానికి నెలకు రూ.5 వేలు పెన్షన్ అందిస్తారు. రాజధాని ప్రాంతంలో అభివద్ధి పథకాలు లేదా ల్యాండ్ పూలింగ్ పథకాలు చేపట్టినప్పుడల్లా, పైన పేర్కొన్న పరిహార పథకం ఆ కొత్త ప్రాంతాలకు కూడా వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వం, అథారిటీకి అనుకూలంగా యజమాని, రైతు భూమిని అప్పగించడం అనేది సరెండర్ ఫారంపై సంతకం చేయడం ద్వారా జరుగుతుంది. అటువంటి సంతకం చేసినప్పుడు, శీర్షిక అథారిటీకి అనుకూలంగా బదిలీ చేయబడుతుంది, ఈ సరెండర్ ఫారంనకు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సిన అవసరం లేదు. వ్యవసాయ కార్యకలాపాలను నిర్వహిస్తున్న రైతులు, పట్టాదార్ పాస్ బుక్ టైటిల్ డీడ్ కలిగి ఉన్న రైతులు పంట స్వభావంతో సంబంధం లేకుండా ఒకసారి వ్యవసాయ రుణ మాఫీకి అర్హులు అవుతారు. సంబంధిత భూమిపై ఉన్న రుణంలో గరిష్టంగా రూ.1.50 లక్షలు ప్రభుత్వం బ్యాంకులకు చెల్లిస్తుంది. తద్వారా రుణమాఫీ అమలు చేస్తారు. గహ రహితులకు, అలాగే అభివద్ధి సమయంలో గహాలను కోల్పోయిన వారికి గహాలను అందిస్తారు. భూములు ఇచ్చిన రైతుల కుటుంబాల్లోని పిల్లలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. వద్ధులు, నిరుపేదలకు వద్ధాప్య గహాల సేవలు అందిస్తారు. అన్న క్యాంటీన్ల నుండి సబ్సిడీ ఆహారం అందుతుంది. నివాసితులకు చెందిన ట్రాక్టర్లు, ఇతర నిర్మాణ సంబంధిత యంత్రాలను ప్రభుత్వం/అథారిటీ తీసుకునే అభివద్ధి కార్యకలాపాల్లో ఉపయోగిస్తారు. ప్రైవేట్ భూములలో టేకు చెట్లను కత్తిరించడానికి, విక్రయించడానికి అటవీ శాఖ ద్వారా యాజమాన్యం, రవాణా అనుమతిని జారీ చేస్తారు. ఏదైనా ఫీజు చెల్లింపు నుండి రైతులు/యజమానులకు మినహాయింపు ఇస్తారు. చట్టంలోని సెక్షన్ 56 కింద ల్యాండ్ పూలింగ్ పథకం ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసిన తరువాత రైతులు తమ పొలాల్లో నిలబడి ఉన్న పంట ఉత్పత్తులను తీసుకోవచ్చు. ల్యాండ్ పూలింగ్ పథకం అమలు ప్రక్రియలో అభివద్ధి కార్యకలాపాలకు బదులుగా భూస్వాములు, ఇతర బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు, నష్టాలను పరిష్కరించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను తీసుకురావాలి. మార్గదర్శకాలలో గ్రామ కంఠం కాకుండా ఇతర ప్రాంతాలలో నిర్మాణాలకు ఇచ్చే పరిహారంతోపాటు స్టాండింగ్ పంటలకు కూడా వార్షిక పంటలకు పరిహారం ఇస్తారు. పునర్వ్యవస్థీకరించబడిన ప్లాట్లు, భూములను అభివద్ధి ఒప్పందం ప్రకారం పరిహారం, సదుపాయాలు అందిస్తారు.

సిఎం హెలికాప్టర్, ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్

ఆందోళనకు గురైన ప్రయాణీకులు

వార్త మెయిన్‌లో

మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి బెయిల్

వార్త మెయిన్‌లో

ప్రజా సమస్యలపై పోరాడిన త్రిమూర్తులు

నేడు పెనమలూరు సెంటరులో సంస్మరణ సభ

వార్త 5లో

సమ్మెను విరమించండి : చీఫ్ ఇంజినీర్ శ్రీనాధరెడ్డి

సమస్యలు పరిష్కారం అయ్యే వరకు విరమించేది లేదు: యూనియన్ నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : తమ న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించేంత వరకు సమ్మెను విరమించేది లేదని మునిసిపల్ ఇంజినీరింగ్ కార్మికులు స్పష్టం చేశారు. జీఓ నెంబర్ 36 ప్రకారం ఇంజినీరింగ్ కార్మికులకు రూ. 21 వేలు, రూ.24 వేలు వేతనంతో పాటు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని గత వారం రోజుల నుంచి సమ్మె చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికుల తరుపున మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిూస్ యూనియన్ (సిఐటియు) నేతలు మంగళవారం నగరపాలక సంస్థ అధికారులతో చర్చించారు. నగర కమిషనర్ తరుపున చీఫ్ ఇంజినీర్ ఆర్ శ్రీనాధరెడ్డి కార్మిక సంఘం నేతలతో చర్చలు జరిపారు. పెరుగుతున్న ధరలు, పని కష్ట–నష్టాలను దృష్టిలో ఉంచుకొని కనీస వేతనం రూ.21 వేలు, 24 వేలు పెంచాలని పలు సార్లు వినతిపత్రాలు అందజేస్తూ, ఆందోళనలు చేస్తున్నప్పటికీ...ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, చేసేది లేక సమ్మెకు దిగాల్సి వచ్చిందని యూనియన్ నేతలు స్పష్టం చేశారు. గత వారం రోజుల నుంచి రోడ్డుమీదకొచ్చి ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. దీనిపై చీఫ్ ఇంజినీర్ మాట్లాడుతూ...ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ను నియమించారని, ఆ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌కు ప్రస్తుతం ఉన్న కార్మికుల సమస్యలను తెలియజేస్తారని, వారు ఈ సమస్యకు ఖచ్చితంగా ఒక పరిష్కార మార్గాన్ని తెస్తారని అన్నారు. సమ్మెలో ఉన్న కార్మికులందరూ సమ్మెను విరమించి, పనుల్లోకి చేరాలని కోరారు. చీఫ్ ఇంజినీర్ మాట్లాడిన దానిపై యూనియన్ నేతలు అంగీకరించలేదు. ఎప్పుడయితే తమ సమస్యలను పరిష్కరించి, లిఖితపూర్వకమైన హామీని ప్రభుత్వం ఇస్తుందో అప్పటి వరకు సమ్మెను విరమించేది లేదని నేతలు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, నాయకులు టి ప్రవీణ్, స్టీఫెన్‌బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీ త్వరగా పూర్తి చేయండి

వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ పరిధిలోగల పెన్షన్ల పంపిణీలను సత్వరమే పూర్తి చెయ్యాలని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు . మంగళవారం ఉదయం 43వ డివిజన్ వాటర్ ఊర్మిళ సుబ్బారావు నగర్, హెచ్ బి కాలనీ ప్రాంతాలన్నీ పర్యటించి పెన్షన్ లబ్ధిదారులకు స్వయంగా తామే ఆధార్ కార్డు , రియల్ టైం బెనిఫిషరీ ఐడెంటిఫికేషన్ సిస్టం యాప్ లో పరిశీలించి పెన్షన్ నగదు అందజేశారు. వారితో మాట్లాడి ప్రతి నెల సరైన సమయానికి పెన్షన్ అందుతుందా లేదా, ఎంత పెన్షన్ అందుతుంది వంటి విషయాలపై అర తీశారు. ఊర్మిళ సుబ్బారావు నగర్ పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి అక్కడ జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ పనులను వేగవంతం చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని పనులు చేసేటప్పుడు ట్రాఫిక్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రైన్ల లో మురుగుపారుదల నిరంతరాయంగా జరిగేటట్టు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. తదుపరి హెచ్ బి కాలనీ అన్న క్యాంటీన్ ను పరిశీలించి, కిచెన్ శుభ్రత ఆహార నాణ్యత మరుగుదొడ్ల నిర్వహణ ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యాన పంటలతో అన్నదాతలకు అధిక రాబడి : కలెక్టర్

ప్రజాశక్తి - ఎ.కొండూరు : 2025–26లో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు చేపట్టేందుకు ప్రతి గ్రామపంచాయతీకి 20 ఎకరాలు, జిల్లా మొత్తంమీద 4 వేల ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని.. యుద్ధప్రాతిపదికన రైతులను ప్రోత్సహించి, సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు వల్ల చిన్న రైతులు పేదరికం నుంచి బయటపడేందుకు వీలవుతుందని, అధిక ఆదాయం లభిస్తుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ ఎ.కొండూరులో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నిమ్మ తోట సాగును చేపట్టిన ఓ రైతు పొలాన్ని సందర్శించి.. స్వయంగా నిమ్మ మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎ.కొండూరుకు 375 ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని.. ఇప్పటికే 224 ఎకరాలను గుర్తించి, ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల్లో రాజీపడొద్దు

డిసిజిలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : ప్రతి ప్రాణం అత్యంత విలువైనదని, ప్రజల భద్రతకు తొలి ప్రాధాన్యమివ్వాలని, పరిశ్రమల భద్రతా ప్రమాణాల్లో రాజీపడే ప్రసక్తే లేదని, నిబంధనలను తుచ తప్పకుండా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని పరిశ్రమల యాజమాన్యాలు, అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ (డీసీజీ) సమావేశం జరిగింది. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, కొండపల్లి పారిశ్రామిక సంఘం ప్రతినిధి ఎంఎస్.రామచంద్రరావు, డీపీవో పి.లావణ్య కుమారి, హెచ్‌పీసీపీఎల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, వీటీపీఎస్ తదితర పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఎంజి రోడ్ లో ఉన్న ముగ్ధ షో రూమ్, సెయింట్ జాన్ స్కూల్ భవనం ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి అన్న అంశాలపై అవగాహన కల్పించారు.

In the Court of the VIII Addl. District Judge at Vijayawada
E.P. No. 16 of 2024
in O.S.No. 87 of 2017

Between:
Eda Koti Reddy ...DHR/Plaintiff
And
Seelam Jhansi Lakshmi and Another ... JDR's/Defendants

JDR No. 1
Seelam Jhansi Lakshmi
W/o. Prakash Reddy
R/o. D.No. 1-113, Nunna Village,
Vijayawada Rural Mandal,
NTR District-521 212.

పై నెంబరు E.P లో JDR No.1కు U/or. XXI Rule 34 of CPC notice లు ఈ ప్రకటన ద్వారా జారీ చేయు నిమిత్తము పైన సూచించిన కోర్టువారు ది. 15-07-2025వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున సదరు JDR No.1 ది. 15-07-2025 తేదీన పైన సూచించిన కోర్టువారి ఎదుట ఉదయం గం. 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరై తమకు గల అభ్యంతరములు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు
అన్నపురెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, అడ్వకేట్ ఫర్ JDR No.1
ఫ్లాట్ నెం. 108, సిద్ధార్థ అపార్ట్‌మెంట్స్,
డో.నెం. 24-3-47, ఐనాక్స్ థియేటర్ ప్రక్కన,
ఆంధ్రరత్న రోడ్, గాంధీనగర్, విజయవాడ-3.

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ
ఓ.ఎస్. నెం. 1860/2023

బిట్వీన్ :
పీతల సత్యనారాయణ .... వాది
మరియు
1. వల్లంశెట్టి మధు అలియాస్ మధుసూధనరావు
2. వల్లంశెట్టి పద్మ ...ప్రతివాదులు

పైన ఉదహరించిన కేసులో శ్రీ కోర్టువారు చాలాసార్లు సమన్లు జారీచేసినన్నూ మీరు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టువారు పత్రికా ముఖముగా మీకు సమన్లు జారీచేస్తూ ది: 08.07.2025వ తేదీన వాయిదా వేసినారు. కనుక మీరు ఇరువురు వాయిదా రోజున హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలెనని లేనిచో మీ పరోక్షముగా సదరు కేసు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టువారు ఉత్తర్వులతో....

విజయవాడ
తేది: 30.06.2025

ఎన్. చంద్రశేఖర్,
న్యాయవాది, విజయవాడ.
సెల్: **9246492488**

IN THE COURT OF THE PRINCIPAL FAMILY COURT JUDGE AT VIJAYAWADA
F.C.O.P.NO.1606/2024 (MATAINANCE CASE)

Between:-
1.Makani Santhoshi
2. Makani Chanakya Kumar ... Petitioner
And
Makani Praveen Kumar ...... Respondent

To.
Makani Praveen Kumar S/o. janaradhana Rao, R/o. 5/84-1-2, Gudivada Byapass Road, Driver Colony, Opp. Yelavathi grounds, Gudivada-521301.

Please take notice that the above Petition is posted to 31/07/2025 for your appearance and so that all of you are noticed to appear before the court on that day at 10.30.A.M. Else the Petition will be decided in your absence.

Court Adjournment date :- 31/07/2025

Vijayawada.
Dt. 01/07/2025

Bevara Atchuteswar,
Gundu Gangadhar,
Advocates for Decree Holder

మహారాజశ్రీ విజయవాడ ఎడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ 4వ ఫ్యామిలీ కోర్టు వారి కోర్టులో
ఎఫ్‌సిఓపి నం.: 428/2024

వీరి మధ్య
కంసాని అనగా., వెలగా భవానీ
తండ్రి వెలగా సాంబశివరావు (లేట్)
మారుతీనగర్, విజయవాడ.
...వాది
మరియు
కంసాని రవి కుమార్
తండ్రి కంసాని వెంకట రావు
మోగులూరు గ్రామం
కంచికచర్ల మండలం
ఎన్టీఆర్ కృష్ణా జిల్లా.
... ప్రతివాది

టు,
ప్రతివాది–1
కంసాని రవి కుమార్

పైన తెలిపిన కోర్టు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం **ది. 02-07-2025** నకు వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా రోజున **ఉదయం 10-30 గం.లకు** మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టువారి యెదుట హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరుపబడును అని యిందుమైలముగా తెలియచేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం వాయిదా **తేది: 02.07.2025**

జి. శ్రీ హరి
అడ్వకేట్.
ఫోన్: 9492935686

తేది: 02.07.2025
ప్రదేశం: విజయవాడ.

కోర్టు ప్రకటన

మహారాజ శ్రీ పశ్చిమ గోదావరి జిల్లా: ఏలూరు 8వ అదనపు జిల్లా జడ్జి (యస్.సి, యస్.టి) వారి కోర్టులో

ఇ.పి.నెం:126/ 2024
ఇన్ ఒ.యస్ నెం: 352/2015
(2వ అదనపు జడ్జి విజయవాడ వారి కోర్టు ఫైల్)

బిట్వీన్:–
చేకూరి శ్రీనివాసరాజు .... డిక్రీ హెల్డార్
మరియు

1)మెస్సర్స్ యుగంధర్ హౌసింగ్ ప్రవేట్ లిమిడెడ్, విజయవాడ రిప్రజెంటెండ్ బై మేనేజింగ్ డైరెక్టర్ ముప్పవరపు మహేశ్వరరెడ్డి తండ్రి రాఘవరెడ్డి, హిందువు పురుషుడు,వయస్సు 49సం॥ ఆఫీసు డోర్ నెం:52-1/1-1, 1వ అంతస్థు వినాయక థియేటర్ దగ్గర,వెటర్నరీ కాలనీ, విజయవాడ-8 ,

2)ముప్పవరపు మహేశ్వరరెడ్డి తండ్రి రాఘవరెడ్డి, హిందువు పురుషుడు,వయస్సు 49సం॥ రిప్రజెంటెండ్ బై మేనేజింగ్ డైరెక్టర్ మెస్సర్స్ యుగంధర్ హౌసింగ్ ప్రవేట్ లిమిడెడ్, విజయవాడ ఆఫీసు డోర్ నెం: 52-1/1-1, 1వ అంతస్థు వినాయక థియేటర్ దగ్గర, వెటర్నరీ కాలనీ, విజయవాడ-8. .1,2.....జె.డి.అర్స్

పై నెంబరు ఇ.పి ని డిహెచ్.ఆర్ గారు దావా డిక్రీ తేది.**23-02-2023** ప్రకారం సదరు డిక్రీ బాకీ, ఖర్చులు మరియు ఇ.పి ఖర్చులతో సహా వసూలు చేసి రాబట్టుకొనే నిమిత్తం మీ ఇరువురు పైన తెలిపిన వారి కోర్టులో ఇ.పి దాఖలు చేయడమైనది. సదరు కేసులో మీలో 1వ వారు నోటీసు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నందున సదరు నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీపై అమలు నిమిత్తం ది. **23-06-2025** నుండి **15-07-2025**కి వాయిదా వేసినారు. కావున మీరు ది.**15-07-2025** ఉదయం **10.30**గం॥లకు స్వయంగా గాని లేక మీతరుపున వాదనలుగాని ,అభ్యంతారాలు గాని తెలియ పరుచు కోవచ్చును. అట్లు లేని యెడలశ్రీ కోర్టువారు సదరు పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించి సదరు సొమ్ము ఇ.పి షెడ్యూలుఆస్థికోర్టు ద్వారావేలం వేయించి బాకీ సొమ్ము యావత్తును రాబట్టడం అగునని ఇందుమూలంగా తెలియజేయడం మైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: **15-07-2025**
ఇట్లు:– టి.వి నవకుమార్
కె.అర్.రాఘవేంద్రరావు
పిటీషనర్ / డి.హెచ్.అర్ తరుపున న్యాయవాదులు
గాంధీనగర్, విజయవాడ-530003

Vijayawada,
Date 29-06-2025.

కోర్టు ప్రకటన

మహారాజ శ్రీ పశ్చిమ గోదావరి జిల్లా: ఏలూరు 8వ అదనపు జిల్లా జడి (యస్.సి, యస్.టి)వారి కోర్టులో

ఇ.పి.నెం:127/ 2024
ఇన్ ఒ.యస్ నెం: 353/2015
(2వ అదనపు జడ్జి విజయవాడ వారి కోర్టు ఫైల్)

బిట్వీన్:–
పెనుమత్స జగన్నాథరాజు......... డిక్రీ హెల్డార్
మరియు

1)మెస్సర్స్ యుగంధర్ హౌసింగ్ ప్రవేట్ లిమిడెడ్, విజయవాడ రిప్రజెంటెండ్ బై మేనేజింగ్ డైరెక్టర్ ముప్పవరపు మహేశ్వరరెడ్డి తండ్రి రాఘవరెడ్డి, హిందువు పురుషుడు, వయస్సు 49సం॥ ఆఫీసు డోర్ నెం: 52-1/1-1, 1వ అంతస్థు వినాయక థియేటర్ దగ్గర, వెటర్నరీ కాలనీ, విజయవాడ -8 ,

2)ముప్పవరపు మహేశ్వరరెడ్డి తండ్రి రాఘవరెడ్డి, హిందువు పురుషుడు,వయస్సు 49సం॥ రిప్రజెంటెండ్ బై మేనేజింగ్ డైరెక్టర్ మెస్సర్స్ యుగంధర్ హౌసింగ్ ప్రవేట్ లిమిడెడ్, విజయవాడ ఆఫీసు డోర్‌నెం: 52-1/1-1, 1వ అంతస్థు వినాయక థియేటర్ దగ్గర, వెటర్నరీ కాలనీ, విజయవాడ-8 1,2.....జె.డి.అర్స్

పై నెంబరు ఇ.పి ని డిహెచ్.ఆర్ గారు దావా డిక్రీ తేది.**23-02-2023** ప్రకారం సదరు డిక్రీ బాకీ, ఖర్చులు మరియు ఇ.పి ఖర్చులతో సహా వసూలు చేసి రాబట్టుకొనే నిమిత్తం మీ ఇరువురు పైన తెలిపిన వారి కోర్టులో ఇ.పి దాఖలు చేయడమైనది. సదరు కేసులో మీలో 1వ వారు నోటీసు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నందున సదరు నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీపై అమలు నిమిత్తం ది. **23-06-2025** నుండి **15-07-2025**కి వాయిదా వేసినారు. కావున మీరుది.**15-07-2025** ఉదయం **10.30**గం॥లకు స్వయంగా గాని లేక మీతరుపున వాదనలుగాని ,అభ్యంతారాలు గాని తెలియ పరుచు కోవచ్చును. అట్లు లేని యెడలశ్రీ కోర్టువారు సదరు పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించి సదరు సొమ్ము ఇ.పిషెడ్యూలుఆస్థికోర్టు ద్వారావేలంవేయించి బాకీ సొమ్ము యావత్తును రాబట్టడం అగునని ఇందుమూలంగా తెలియజేయడం మైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: **15-07-2025**
ఇట్లు:– టి.వి నవకుమార్
కె.అర్.రాఘవేంద్రరావు
పిటీషనర్ / డి.హెచ్.అర్ తరుపున న్యాయవాదులు
గాంధీనగర్, విజయవాడ-530003

Vijayawada,
Date 29-06-2025.

కోర్టు ప్రకటన

మహారాజశ్రీ పశ్చిమ గోదావరి జిల్లా: ఏలూరు 8వ అదనపు జిల్లా జడ్జి (యస్.సి, యస్.టి) వారి కోర్టులో

ఇ.పి.నెం:125/ 2024
ఇన్ ఒ.యస్ నెం: 351/2015
(2వ అదనపు జడ్జి విజయవాడ వారి కోర్టు ఫైల్)

బిట్వీన్:–
కూసంపూడి అనురాధ......... డిక్రీ హెల్డార్
మరియు

1)మెస్సర్స్ యుగంధర్ హౌసింగ్ ప్రవేట్ లిమిడెడ్, విజయవాడ రిప్రజెంటెండ్ బై మేనేజింగ్ డైరెక్టర్ ముప్పవరపు మహేశ్వరరెడ్డి తండ్రి రాఘవరెడ్డి, హిందువు పురుషుడు, వయస్సు 49సం॥ ఆఫీసు డోర్ నెం: 52-1/1-1, 1వ అంతస్థు వినాయక థియేటర్ దగ్గర, వెటర్నరీ కాలనీ, విజయవాడ ,

2)ముప్పవరపు మహేశ్వరరెడ్డి తండ్రి రాఘవరెడ్డి, హిందువు పురుషుడు,వయస్సు 49సం।మెస్సర్స్ యుగంధర్ హౌసింగ్ ప్రవేట్ లిమిడెడ్, విజయవాడ। ఆఫీసు డోర్‌నెం: 52-1/1-1, 1వ అంతస్థు వినాయక థియేటర్ దగ్గర, వెటర్నరీ కాలనీ, విజయవాడ.-8 .... .1,2.జె.డి.అర్స్

పై నెంబరు ఇ.పి ని డిహెచ్.ఆర్ గారు దావా డిక్రీ తేది.**23-02-2023** ప్రకారం సదరు డిక్రీ బాకీ, ఖర్చులు మరియు ఇ.పి ఖర్చులతో సహా వసూలు చేసి రాబట్టుకొనే నిమిత్తం మీ ఇరువురు పైన తెలిపిన వారి కోర్టులో ఇ.పి దాఖలు చేయడమైనది. సదరు కేసులో మీలో 1వ వారు మరియు 2వ వారు నోటీసు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నందున సదరు నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీపై అమలు నిమిత్తం ది. **23-06-2025** నుండి **15-07-2025**కి వాయిదా వేసినారు. కావున మీరు ది.**15-07-2025** ఉదయం **10.30**గం॥లకు స్వయంగా గాని లేక మీతరుపున వాదనలుగాని ,అభ్యంతారాలు గాని తెలియ పరుచు కోవచ్చును. అట్లు లేని యెడల శ్రీ కోర్టువారు సదరు పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించి సదరు సొమ్ము ఇ.పిషెడ్యూలు ఆస్థికోర్టు ద్వారా వేలం వేయించి బాకీ సొమ్ము యావత్తును రాబట్టడం అగునని ఇందుమూలంగా తెలియజేయడంమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: **15-07-2025**
ఇట్లు:– టి.వి నవకుమార్
కె.అర్.రాఘవేంద్రరావు
పిటీషనర్ / డి.హెచ్.అర్ తరుపున న్యాయవాదులు
గాంధీనగర్, విజయవాడ-530003

Vijayawada,
Date 29-06-2025.

IN THE COURT OF THE XXVI ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
O.P NO. 1523 of 2023

Between:-
N.John Babu & others ...Petitioner
AND
Thirumala Cabs & others ...Respondents

To,
1.Thirumala Cabs,
Rep.By M.S.Kumar
R/o D.no.54-6-42, 4th Lane,
Phase 131, Auto Nagar, Vijayawada,
Urban, A.P-520007.

Please take notice that the petitioners have filed a case against you under MV Act and the said case is posted to 23-07-2025 for your appearance at 10-30 A.M. before the Hon'ble Court either in person or through an Advocate filing which the matter will be Decided on merits.

(BY ORDER OF THE COURT)

D. MADAN MOHAN
ADVOCATE
HYDERABAD
Cell No. 9849137526

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

రౌండ్‌టేబుల్‌లో కార్మిక సంఘాలు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం బుట్టాయిపేట సిఐటియు జిల్లా కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని, ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి పది గంటల పని విధానం వంటి వాటిని కార్పొరేట్లకు అనుకూలంగా సవరించిందని, ఈ కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తూ, దేశానికి అనేక రకాలుగా సాయం చేస్తున్న ఎల్ఐసి లాంటి సంస్థలను కూడా ప్రైవేటుకరించే విధానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, కార్మికులకు కనీస వేతనం అమలుచేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. యూనియన్ బ్యాంకు జోనల్ ఉపాధ్యక్షులు జి.దుర్గారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ కేటాయించకుండా తగ్గిస్తూ చట్టానికి తూట్లు పొడుస్తుందని, శ్రామికుల పని దినాలు తగ్గిస్తుందని అన్నారు. ఈ సమావేశానికి ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగత రమాదేవి అధ్యక్షత వహించగా కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాలరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, పౌర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొడాలి శర్మ, జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రం జిల్లా నాయకులు డి వాసు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు టి. చంద్రపాల్, జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్, నారాయణ, ఐఎన్‌టియుసి పట్టణ నాయకులు ఆయుబ్ ఖాన్, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ రిటైర్డ్ యూనియన్ నాయకులు ఎండి.యునస్, సీఐటీయు మచిలీపట్నం మండల కన్వీనర్ చిరువోలు జయరావు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** సార్వత్రిక సమ్మెకు సహకరించాలని కోరుతూ వంట ఏజెన్సీ కార్మిక సంఘం నాయకులు మంగళవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షురాలు సమ్మక్క, లలిత, సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు, నాయకులు శ్రీనివాసరెడ్డి, బెజవాడ తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడు, పునాదిపాడు, కొలవెన్ను గ్రామ పంచాయతీలలో, ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కంకిపాడు మండల విద్యాశాఖ కార్యాలయం, వెలుగు కార్యాలయాల్లో సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా సిఐటియు యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు, కంకిపాడు సిఐటియు మండల కార్యదర్శి నరేష్, సీఐటీయూ మండల అధ్యక్షురాలు జి కుమారి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శ్రీహరి పాల్గొన్నారు. సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కానూరు ఆటోనగర్లో ప్రతి ఒక్క ఇండస్ట్రీకి తిరుగుతూ నాయకులు, కార్యకర్తలు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షులు వై.నరసింహారావు, సిఐటియు పెనమలూరు మండల కమిటీ అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, సిఐటియు నాయకులు షేక కాసిం, షేక్ మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రు మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం మంగళవారం సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటి రాజు, వి.వెంకటేశ్వరరావు, శేషు కుమార్, వి.రాంబాబు, సిహెచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



పెనమలూరులో సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గుడివాడ: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు రైల్వే పోలీస్ ఎస్ఐ మహబూబ్ షరీఫ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడివాడ రైల్వే స్టేషన్ పరిధిలోని దోసపాడు రైల్వే స్టేషన్ దగ్గర గుర్తు తెలియని రైలు ఢీకొని మరణించినట్లు తెలిపారు. మృతుని వయసు సుమారు 60 సంవత్సరాలు ఉంటుందన్నారు. మృతుడి సమాచారం తెలిసిన వారు గుడివాడ రైల్వే పోలీసుస్టేషన్ ఫోన్ నెంబర్లు 9440627570, 9866221412లకు సమాచారం తెలియజేయాలన్నారు.



రోడ్డుపైనే మురుగు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: బందరు ప్రజలకు వానొస్తే ముంపు కష్టాలు వాన లేకపోతే మురుగు కష్టాలు తప్పేటట్లుగా లేవు. మచిలీపట్నం పదో డివిజన్లో సువర్ణ కళ్యాణ మండపం పక్క వీధిలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. పెన్షన్ పంపిణీ కార్యక్రమం ను నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది వార్డు శానిటేషన్ను పూర్తిగా గాలికి వదిలేశారనీ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే ప్రాంతంలో పదో డివిజన్ ఇన్చార్జిలు పెన్షన్ పంపిణీకి పోటీ పడుతున్నారే తప్ప శానిటేషన్‌పై దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు రూ.12,23,641 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్ తన కార్యాలయంలో మంగళవారం అందజేశారు. బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం పేదలు సమర్పించే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చేస్తున్న సీఎం చంద్రబాబుకు లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

వెంకటసుబ్బయ్యకు నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటశాల చరిత్రను లిఖించిన ప్రముఖ చరిత్రకారుడు పండిత గొర్రెపాటి వెంకటసుబ్బయ్య జయంతి, వర్ధంతి సందర్భంగా స్వచ్ఛ ఘంటశాల బృందం మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఘంటశాల ఐటిఐ కాలేజీ రోడ్డులోని పండిత సుబ్బయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఘంటశాల సంస్థ కార్యకర్తలు గొర్రెపాటి సురేష్, వేమూరి రత్నశేఖర్, పోతన లక్ష్మీశ్వరరావు, వడ్లమూడి వెంకట కృష్ణారావు, దోనేపూడి అహోబలరావు, వడ్డమూడి ప్రసాదరావు, పోతన వెంకటేశ్వరరావు, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, పరుచూరి వెంకట గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ విజయసారథికి సత్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు ఉన్నత విధులు నిర్వహించి జిల్లా కలెక్టర్ మన్ననలు పొందటం చాలా గొప్ప విషయమని మండల తాసిల్దార్ బి.లోకరాజు అన్నారు. గుడ్లవల్లేరు ఎంపీడీవో తమ్మిశెట్టి విజయసారథి పదవీ విరమణ కార్యక్రమం వేమవరం అమ్మ కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ విజయసారథి 31 సంవత్సరాలకు పైగా వివిధ రకాల హోదాల్లో విధులు నిర్వహించారని అన్నారు. స్నేహితులు, బంధువులు, అధికారులు ఆయనను ఘనంగా సన్మానించి, సన్మాన పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్, ఏలూరు జిల్లా ఏపీవో రోళ్లగంటి విక్టర్, పెదపారుపూడి డిప్యూటీ ఎంపీడీవో వంకా శ్రీనివాసరావు, ఎస్సై సత్యనారాయణ, ఇన్చార్జ్ ఎంపీడీవో ఎండి ఇమ్రాన్, కొత్త శ్రీనివాసరావు, జంగం మోహన్‌రావు పాల్గొన్నారు.



ఆకతాయిలకు శక్తి టీమ్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి-గుడివాడ: వివిధ కళాశాలల వద్ద విద్యార్థులను ద్విచక్ర వాహనాలతో భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆకతాయిలను డ్రోన్ కెమెరాలతో వన్‌టౌన్-1 శక్తి టీమ్ సభ్యులు ఏడుగురిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చినట్లు వన్‌టౌన్ సిఐ కె.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి గంగాధరరావు ఆదేశాల మేరకు, డియస్‌పి ధీరజ్ వినీల్ పర్యవేక్షణలో గుడివాడ డివిజన్‌లో డ్రోన్ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో కొంత మంది ఆకతాయిలు కళాశాలలు వదిలే సమయంలో విద్యార్థిలను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు సమాచారం రావడం జరిగిందన్నారు. తమ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న శక్తి టీమ్ సభ్యులతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి 7గురు యువకులను అదేపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం యువకుల తల్లిదండ్రులను పిలిపించి యువకులకు శక్తి టీమ్ సభ్యులతో కలసి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నసమారాధన కార్యక్రమాన్ని చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ప్రారంభించారు. చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, జనసేన నేత అడపా రాంబాబు తదితర పెద్దలు సీఐ ఈశ్వరరావుతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ పెద్దలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. తొలుత సీఐ ఈశ్వరరావు అయ్యప్పస్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అతిథులను ఆలయ కమిటీ పెద్దలు సత్కరించారు.

అభివృద్ధిలో అలసత్వం వద్దు : సాయిబాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండలంలో వివిధ శాఖల అధికారులు విధులలో అలసత్వం వదిలి అభివృద్ధికి కృషి చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు సూచించారు. మంగళవారం అవనిగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ తుంగల సుమతి దేవి అధ్యక్షతన నిర్వహించారు. సాయిబాబు మాట్లాడుతూ అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి సమాచారంతో ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని వారి శాఖలలో అభివృద్ధి పనులు ఏ మేరకు కొనసాగుతున్నాయో వివరించాలన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు వారి శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. అధికారులు ఎవరూ విధులలో నిర్లక్ష్యంగా ఉండరాదని సూచించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్, డ్రైనేజీ, సాగునీరు, వ్యవసాయం, రెవెన్యూకు సంబంధించిన పలు సమస్యలపై ఎంపిటిసిలు పలు ప్రశ్నలు లేవనెత్తారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా ఒక్క మోదుమూడిలోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ఎంపీటీసీ వర్రె నరేష్ గుర్తు చేశారు. ఇందువల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి తమకు సమాచారం ఇవ్వడం లేదంటూ ఎంపీటీసీ సభ్యులు అధికారులను నిలదీశారు. వ్యవసాయ శాఖకు సంబంధించి పూర్తిస్థాయిలో ఎరువులు విత్తనాలు అందుబాటులో లేవని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు ఎరువులు విత్తనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీలు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఎం మరియాదేవి, తాసిల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయిబాబు

నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : దేవరపల్లి కోటి పుట్టినరోజున పురస్కరించుకుని పేద నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణి చేయడం అభినందనీయమని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. మంగళవారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని శ్రీదేవరకొండ నాగన్న సత్రంలో గుడివాడ డివిజన్‌స్థాయి సాయి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు దేవరపల్లి కోటి పుట్టినరోజును పురస్కరించుకుని నోటు పుస్తకాల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు లింగం చిట్టిబాబుతో కలసి దింట్యాల మాట్లాడుతూ గుడివాడ డివిజన్ శ్రీసాయి నాయీ బ్రాహ్మణ సంక్షేమసేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి నేడు పేద విద్యార్థులకు నోట్సులు పంపిణి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టపు చిన్నా, సంఘ పెద్దలు మారెళ్ళ వెంకటేశ్వరరావు, డా॥ఆముదాలపల్లి పూర్ణచంద్రరావు, దేవస్థానం ఇఓ కందుల వేణుగోపాలరావు, సంఘ ప్రధాన క్యాదర్శిగా చిర్లపు దుర్గారావు, కోశాధికారిగా వికృతి సత్యం, కొల్లి రాఘవయ్య, తేనేటి వెంకటప్రాణేశ్వరరావు, మణేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, రాఘవయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఇగ్నో రీజనల్ డైరెక్టర్‌గా సుమలత



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్‌గా డాక్టర్ కె.సుమలత మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డిఆర్ శర్మ సోమవారం పదవి విరమణ చేశారు. గతంలో డాక్టర్ సుమలత విజయవాడ ప్రాంతీయ కేంద్రానికి 2019 అక్టోబర్ నుంచి 2024 ఫిబ్రవరి వరకు రీజినల్ డైరెక్టర్‌గా పని చేశారు. రీజనల్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాంతీయ కేంద్రం పరిధిలోని విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తామని, దూరవిద్యను ఎక్కువ మందికి చేరువ చేయనున్నట్లు తెలిపారు. ప్రాంతీయ కేంద్రం పరిధిలో అధ్యయన కేంద్రాలు లేని జిల్లాల్లో నూతన అధ్యయన కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. పలు నూతన కోర్సులను ఆయ అధ్యయన కేంద్రాల్లో ప్రవేశ పెట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన సుమలతకు డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ ప్రసాద్ బాబు, శరత్ చంద్ర, అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ మమత, డిప్యూటీ రిజిస్ట్రార్ బాలచందర్, ఇగ్నో సిబ్బంది అభినందనలు తెలిపారు.



ఉచిత వైద్య శిబిరం

విజయవాడ : సృజన ఫౌండేషన్- సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో శ్రీ హర్ష వాస్కులర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ఎండోవాస్కులర్ సర్జన్ శ్రీ హర్ష గుత్తికొండ, జూనియర్ డాక్టర్లు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో వందలాది మంది పాల్గొని వివిధ వైద్య సేవలను పొందారు. ఈ శిబిరంలో జనరల్, ఆప్తామాలజీ, కార్డియాలజీ, ఆంకాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, సైకియాట్రిక్, వాస్కులర్, ఎండోక్రైనాలజీ, వంటి పలు విభాగాలకు సంబంధించి వైద్య నిపుణులు పాల్గొని రోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు అందించారు.

విజయవాడ సిటీ : ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం రౌండ్ టేబుల్ ఇండియా, రోటరీక్లబ్, లేడీస్ సర్కిల్, సుజనా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఎంఎల్ఎ సుజనా చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని క్యాంపును ప్రారంభించారు. ముందుగా ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మెరుగైన ఆరోగ్య ఫలితాలను సాధించాలన్నారు. సమాజ సేవలో భాగస్వామ్యులై సేవలందిస్తున్న వైద్యులను సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, మైలవరపు రత్నకుమారి దుర్గారావు, కూటమి నేతలు ఎమ్మెస్ బేగ్, పైలా సోమినాయుడు, కోగంటి రామారావు, పత్తి నాగేశ్వరావు, తిరుపతి అనూష, యేదుపాటి రామయ్య, పోతిన భేసు కంటేశ్వరుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - వత్సవాయి : మండలం పోలంపల్లి గ్రామ నివాసి యేసు జాన్ అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ గొల్లపూడి ఆంధ్ర హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బాధితుడిని ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. డాక్టర్లతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఎల్ఒసి ద్వారా రూ.లక్ష మంజూరయ్యేలా కృషి చేస్తానని కుటుంబీకులకు ధైర్యం చెప్పారు.

బిఎఎస్ఎఫ్ నూతన ఉత్పత్తులు ఆవిష్కరణ



విజయవాడ : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జర్మనీకి చెందిన బిఎఎస్ఎఫ్ కంపెనీకి చెందిన వాలెక్సియో, మిబెల్యాల అను రెండు ఉత్పత్తులను నగరంలో ఆవిష్కరించారు. విజయవాడలోని హోటల్ ఫ్రైడ్ మాధవలో ఈ మేరకు నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన సాంకేతిక పరిశోధనతో ఈ ఉత్పత్తులను రూపొందించినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిఎఎస్ఎఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సౌత్ ఆసియా హెడ్ నీలాంజన్ సన్యాల్, బిజినెస్ యూనిట్ లీడ్ రమేష్ బాబు, మార్కెటింగ్ మేనేజర్ భార్గవరెడ్డి, ఫీల్డ్ బయాలజిస్ట్ ప్రమోద్, బిజినెస్ డెవలప్‌మెంట్ లీడ్ మనోజ్ కుమార్, టెరిటరి మేనేజర్ వినయ్ ప్రభాత్, డిస్ట్రిబ్యూటర్ సాయిదుర్గా ఆగ్రో ఏజెన్సీస్ మాలెంపాటి రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బిఎఎస్ఎఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సౌత్ ఆసియా హెడ్ నీలాంజన్ సన్యాల్ మాట్లాడుతూ మొదటి ఉత్పాదనైనా వాలెక్సియా కీటకనాశిని వరి పంటలో సుడిదోమపై దీర్ఘకాలం అత్యంత శక్తివంతంగా పనిచేస్తుందని తెలిపారు. సుదీర్ఘకాలం నమ్మకమైన నియంత్రణ కలిపిస్తుందని మొక్క ఎదుగుదల సర్వోత్తమముగా ఉండడాన్ని పెంపొందిస్తుందన్నారు. బిజినెస్ యూనిట్ లీడ్ రమేష్ బాబు మాట్లాడుతూ రెండో ఉత్పాదనైన మిబెల్యా శిలీంద్రనాశిని గురించి వివరిస్తూ వరి పంటలో వచ్చే పాముపొడ తెగులు నుండి దీర్ఘకాలం రక్షిస్తుందని ఉత్పాదక పిలకల శాతాన్ని పెంచే సామర్థ్యాన్ని మొక్కకి అందిస్తుందని తెలిపారు. మార్కెటింగ్ మేనేజర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ వాలెక్సియా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా భారతదేశంలో తయారవుతుందని తెలిపారు. వాలెక్సియో డోస్ 60 మి.లీ/ఎకర, మిబెల్యా డోస్ 120 మి.లి/ఎకరంగా పేర్కొన్నారు.

కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి : సత్యబాబు



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : టిడిపి కూటమి ప్రభుత్వం పాలన చూస్తుంటే నేతి బీరకాయలో నెయ్యి చందంగా ఉందని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు ఏద్దేవా చేశారు. ప్రభుత్వానికి ప్రచార హోరు తప్ప, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసే ఆలోచన లేదన్నారు. ప్రతి నెల మొదటి తేదీన లబ్ధిదారుల ఇంటికెళ్లి పెన్షన్ అందిస్తున్నామని పేర్కొంటున్న ప్రభుత్వానికి కలెక్టర్, మున్సిపల్ ఆఫీసుల్లో సచివాలయాల్లో గుట్టలుగా పేరుకుపోయిన అర్జీదారుల దరఖాస్తులను పరిశీలన చేసి అర్హులైన వారికి సకాలంలో పెన్షన్లు మంజూరు చేయాలన్న శ్రద్ధ లేదన్నారు. 50వ డివిజన్లో సుమారు 200 మంది పెన్షన్ దారుల పింఛన్లు పెండింగ్‌లో ఉండగా కేవలం 13 మందికి మాత్రమే మంజూరు చేయడం దారుణమని మండిపడ్డారు. సదరం సర్టిఫికెట్లు మంజూరు కాక వేలాదిమంది వికలాంగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. సదరం మెడికల్ సర్టిఫికెట్లు మంజూరు ప్రక్రియను రెగ్యులర్‌గా నిర్వహించి స్పీడ్ గవర్నర్స్ స్ఫూర్తిని చాటాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.



సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో డాక్టర్స్ డే

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా వీర మాచనేని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ మంగళవారం జాతీయ డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య సంరక్షణ రంగంలో విశేష కృషి చేసిన సిద్ధార్థ స్కూల్ పూర్వ విద్యార్థులు డాక్టర్ గింజుపల్లి వెంకటేశ్వర చౌదరి (1988 - 89 బ్యాచ్), ఆర్థోపెడిషియన్, ఆంధ్రా హాస్పిటల్స్, డాక్టర్ ఐ.విశాల్ (1993-94 బ్యాచ్), ఎండి, డిఎన్ బిఇన్ సైకియాట్రీ, ఇండ్లాస్ హాస్పిటల్‌లో చీఫ్ సైకియాట్రిస్ట్, డాక్టర్ విఎస్ఆర్ భూపాల్ (1998 బ్యాచ్), ప్రొఫెసర్, హెచ్ఓ డి, కార్డియాలజీ విభాగం, డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌అండ్ రీసెర్చ్, డాక్టర్ ఓలాస్ గోరా (1999-2000 బ్యాచ్), ఎంపీటి (ఆర్థోపెడిక్స్), ఎఫ్ఎన్ఆర్ పిజిడి ఎస్ఆర్, ఫిజియోథెరపిస్ట్, వాసవ్య నర్సింగ్ హోమ్, హాజరయ్యారు. సమాజానికి, ఆరోగ్య సంరక్షణ రంగానికి వారు చేసిన అత్యుత్తమ సేవలకు పాఠశాల యాజమాన్యం వారిని ఘనంగా సత్కరించింది. ఈ పూర్వ విద్యార్థి వైద్యులు ప్రస్తుత విద్యార్థులను ప్రేరణాత్మక ప్రసంగాలు, వారి పాఠశాల రోజుల హృదయపూర్వక జ్ఞాపకాలతో ఉత్తేజపరిచారు. ప్రిన్సిపాల్ మేడా సీతారామయ్య, వైస్-ప్రిన్సిపాల్, కె. రోజ్ మేరీ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక పుట్రేల రోడ్డులోని లయన్స్ మల్టీ సర్వీస్ కమిటీ హాల్‌లో లయన్ రాయల అరుణ కుమారి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్‌లో లయన్ డాక్టర్ కామినేని అచ్యుత బాబు ఎంబిబిఎస్‌ని, లయన్ డాక్టర్ బొమ్మరెడ్డి రామిరెడ్డి ఎంబిబిఎస్‌ని సన్మానించారు. అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన లయన్ అడ్వకేట్ కె.వి.అర్ ఎన్.ముత్యప్రసాద్‌ను శాలువాతో సన్మానించారు.

మెడికల్ ప్రాక్టీషనర్లకు గుర్తింపునివ్వాలి

అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజా సిద్ధార్థ




మాట్లాడుతున్న డాక్టర్ రాజా సిద్ధార్థ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : గ్రామాల నుంచి పట్టణాల వరకు వైద్య సేవలందించే మెడికల్ ప్రాక్టీషనర్లకు తగు గుర్తింపు నివ్వాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజా సిద్ధార్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జులై ఒకటో తేదీ అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా గవర్నర్ పేట ఏపీ రెవెన్యూ భవన్లో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్స్ డేతో పాటు అసోసియేషన్ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రాజా సిద్ధార్థ మాట్లాడారు. ఏ వ్యక్తికైనా ఆనారోగ్య సమస్య వచ్చినప్పుడు మొదటిగా గుర్తుకు వచ్చేది ఆర్ఎంపి డాక్టర్ అని గుర్తు చేశారు. అంతటి ప్రాధాన్యత కల్గిన వైద్య వృత్తిలో జీవనం సాగిస్తున్న మెడికల్ ప్రాక్టీషనర్స్‌కు తగిన గుర్తింపు లభించక వృత్తిపరమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ 2006లో జీవో 429తో ఆర్ఎంపిలకు తగు గుర్తింపు, వృత్తి భద్రత కోసం చర్యలు చెప్పట్టినా, ఆయన అకాల మృతితో ఆ జీవో బుట్ట దాఖలయిన సంగతి తెలిసిందేనన్నారు. జీవో 465 సాధనకు రాష్ట్రంలోని మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘాలన్ని ఒక తాటిపైకి వచ్చి రాష్ట్రస్థాయి ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. శ్రావణ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ఏపీ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.ప్రభాకర్రావు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.సత్యప్రసాద్, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.నారాయణరావు, సమాచార శాఖ చైర్మన్ డా. యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉర్సా క్లస్టర్స్ నూతన సాంకేతిక అభివృద్ధి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ఏఐ మౌలిక సదుపాయాల ప్లాట్‌ఫామ్ డెవలపర్ ఉర్సా క్లస్టర్స్, తన తదుపరి దశ వృద్ధిని ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రసిద్ధి చెందిన సాంకేతిక నాయకుల నియామకాన్ని ప్రకటించింది. ఆ సంస్థ మార్కెటింగ్ హెడ్. వై . రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పలు రాష్ట్రాలలో ఏఐ-ఆప్టిమైజ్ చేయబడిన డేటా సెంటర్‌ల నెట్‌వర్క్‌ను నిర్మిస్తుండడంతో, కొత్త నాయకత్వం ఏఐ పరివర్తనను వేగవంతం చేసేందుకు అవసరమన్నారు. ఇది ప్రపంచ అనుభవాన్ని, లోతైన డొమైన్ నైపుణ్యాన్ని తీసుకు వస్తుందన్నారు.



డాక్టర్ మధుసూదన్ మురారికి అవార్డు

విజయవాడ : ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదన్ మురారికి ఏలూరు రోడ్డు, గుణదల హోటల్ హయత్ ప్లేస్‌లో రోటరీ క్లబ్ విజయవాడ మిడ్‌టౌన్ ఆధ్వర్యంలో అవార్డు దక్కింది. 2025-26 సంవత్సరానికి గానూ రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ సర్వీస్ అవార్డును ప్రదానం చేశారు. మంగళవారం జులై 1 వ తేదీ డాక్టర్స్ డే సందర్భంగా వైద్య వృత్తిలో అత్యుత్తమ, అంకితభావం కనబరిచినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షులు వి. చంద్రశేఖర్, సెక్రెటరీ పి. నాగవసంత్ కుమార్, రోటరీ క్లబ్ సభ్యులు తెలిపారు.

రుద్రవరం గ్రామ వైసిపి అధ్యక్షుడుగా కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల పరిధిలోని రుద్రవరం గ్రామ వైసిపి అధ్యక్షుడుగా భీమిరెడ్డి కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షుడుగా అరవపల్లి గోపి, జనరల్ సెక్రటరీ బత్తుల నాగరాజు, సెక్రటరీగా బాణావతు మహేష్, కోశాధికారిగా మైలమాల బాబు, కార్యవర్గ సభ్యులుగా కొవ్వూరి వెంకయ్య, రేజర్ల తిరుపతిరావు, బత్తుల ఏడుకొండలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పుట్రేలలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలోని పుట్రేల గ్రామంలో పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఏ.డి.ఎ కె.శశికళ ఆధ్వర్యంలో నిర్వహించారు. గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ యన్ రాజశేఖర్ రైతులు వేసవి దుక్కులను చేయడం ద్వారా ఎన్నో పురుగులను, కలుపు నివారించవచ్చని తెలిపారు. వెదజల్లే పద్ధతి లో 15 రోజులు విత్తనాలు చల్లకముందే ప్యారాకాట్ డైక్లోరైడ్ కలుపు మందును, విత్తే 2 రోజుల ముందైతే ప్రెటిలాక్లోర్ 400 గ్రాములు 20 రోజుల తరువాత ఆక్సాడయార్జాల్ పిచికారీ చేయాలని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త కె.లక్ష్మీకళ వెటర్నరీ శాస్త్రవేత్త టి.జస్వంత్ రెడ్డి పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఏ.డి.ఎ కె శశికళ, మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మీ, గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ సహాయకులు భిక్షాలు, రైతులు పాల్గొన్నారు.

పదిలో మంచి ఫలితాలు సాధించేలా ప్రణాళిక : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణాజిల్లాలో రాబోయే సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గూడూరు, పెడన, మచిలీపట్నం మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. తొలుత గూడూరు మండలం లేళ్ల గరువు, కప్పలదొడ్డి గ్రామాలను, పెడన మండలంలో నందమూరు గ్రామం, మచిలీపట్నం మండలంలో గోకవరం గ్రామం సందర్శించారు. ఆయా గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, రీ సర్వే కార్యక్రమం ఏ విధంగా జరుగుతోంది అనే అంశాలను పరిశీలించారు. కప్పలదొడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను సందర్శించి బాలికలతో మధ్యాహ్నం భోజన



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

పథకం గురించి విచారించి వారితో కలిసి నేలపై కూర్చొని సహపంక్తి భోజనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాగా చదువుతున్న వారిని ఒక కేటగిరీగా వేరుచేసి వారిపై ప్రత్యేక దృష్టి సారించి మరింత ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. నందమూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా జరుగుతున్న పనుల గురించి పంచాయతీ కార్యదర్శి జానకి లక్ష్మీ అడిగి తెలుసుకున్నారు. గోకవరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడ జరిగిన రీసర్వే వివరాలను మండల సర్వేయర్ రాజబాబును, గ్రామ సర్వేయర్ విజయను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సర్వే పూర్తయిందని, వీఎస్ లాగిన్‌లో వివరాలు ఉన్నాయని వారు కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజ్, డిఎల్‌డిఓ పద్మావతి, డిఎల్‌పిఓ రజావుల్లా, గూడూరు తహసిల్దారు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కేవీ రామకృష్ణ, మచిలీపట్నం తహసిల్దార్ నాగభూషణం, గూడూరు కప్పలదొడ్డి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు బట్ట తోట శివకళష్ణ, లేళ్లగరువు సర్పంచ్ మానస, నందమూరు సర్పంచు పరస నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు ఎంపిడిఒగా అనూహ్య

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండల పరిషత్ పరిపాలన అధికారిగా అనూహ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.



గతంలో ఎంపీడీవోగా పనిచేస్తూ అనూహ్య ప్రభుత్వ శిక్షణా తరగతులకు వెళ్లడంతో ఈఓపిఆర్డి బి.రాజేశ్వరి కొంతకాలం ఇంచార్జీగా వ్యవహరించారు. తర్వాత ఏఓగా ఉన్న మోటేపల్లి వనజ, ఇటీవల రామకృష్ణ అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చారు.

బాధితురాలికి సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి

వెలివోలులో ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కొడాలి ఝాన్సీకి బేతేల్ మినిస్ట్రీస్ సంఘ సభ్యులు 14 వేల రూపాయలు విలువచేసే బీరువా, గ్యాస్ స్టవ్, నాలుగు కుర్చీలను మంగళవారం బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట ప్రసాద్, ఎర్రగుంట మధు, పడమటి అమరేశ్వర రావు, వేకనూరు కోటేశ్వరరావు, ఉదయగిరి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: అత్యంత ఖరీదైన దంత వైద్యాన్ని ఉచితంగా ప్రజలకు అందిస్తున్నట్లు గుంటూరు సిబార్ డెంటల్ వైద్య విభాగం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్నె ప్రకాష్, హెచ్‌వోడీ డాక్టర్ కడియాల కృష్ణకిషోర్ తెలిపారు. మంగళవారం వైద్యుల దినోత్సవం సందర్భంగా సింగలూరు భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్, సరస్వతి దంపతుల ఆధ్వర్యంలో రిమూవబుల్ కంప్లీట్ డెంచర్(తీసి పెట్టుకునే పూర్తి పళ్ల సెట్) మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంగళ, బుధవారాలు రెండు రోజుల ఈ కార్యక్రమాన్ని గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా సింగలూరు బండారు బ్రహ్మారావు, సీతామహాలక్ష్మి మెమోరియల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించనున్నారు. బుధవారం తీసి పెట్టుకునే పూర్తి పళ్ల సెట్లను మంగళవారం హాజరైన రోగులకు వైద్యులు



అందిస్తారని డాక్టర్ బండారు చెప్పారు. వైద్యులు, సిబ్బంది 30 మందికి పైగా ఈ వైద్య సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ కార్యదర్శి చాపరాల రాజేష్, గుడ్లవల్లేరు సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ(చిన మాస్టారు), ఉద్దంటి శివనాగ మల్లేశ్వరరావు, కోటా పైడేశ్వరరావు, మాచర్ల రమణయ్య, బిట్రా అర్జునరావు, దోనేపూడి ప్రసాద్, తుమ్మలచర్ల లక్షణరావు, ఆకురాతి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు : కాగిత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ప్రతి చివరి ఎకరాకు సాగునీరు అందేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. కవుతరం ఇరిగేషన్ బంగ్లా వద్ద మంగళవారం నీటి సంఘాల ప్రతినిధులతో, ఇరిగేషన్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత సార్వ పంటకు బంటుమిల్లి కెనాల్ ద్వారా వెళ్ళేగేటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రైతులకు సాగునీరు అందించడంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు



తెలిపారు. ప్రతి గ్రామంలోని సాగు భూములకు సాగునీరు అందేలా నీటి సంఘ అలా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇది బి. ఆంజనేయ ప్రసాద్, డి వై ఇఇ ఎస్ శ్రీను, ఏ ఈ లక్ష్మీ తులసి, నిర్మల లారోజా, ఎస్ కే ప్రసాద్, ఎన్ చంద్రమోహన్ రావు వైస్ ప్రెసిడెంట్ పి పోతురాజు, ఎఇ వి రాజ్యలక్ష్మి. అన్ని బిసిలు అధ్యక్షులు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడిన త్రిమూర్తులు

సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు, సిఐటియు పెనమలూరు మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు సంస్మరణ సభ బుధవారం జరుగుతుంది. జూన్ 16వ తేదీన తుదిశ్వాస విడిచిన ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. పెనమలూరు మండలం పోరంకిలోని నివాసం ఉంటున్న ఆయన మండల ప్రజలకు సుపరిచితులు. త్రిమూర్తులు స్వగ్రామం కష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి సమీపంలోని కోడూరుపాడు పంచాయతీ శివారు ఉమామహేశ్వరపురం. నలభై ఏళ్ల క్రితం చిన్నతనంలోనే పోరంకి గ్రామం వచ్చి ఇక్కడే కాల్వగట్టుపై స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. త్రిమూర్తులు ఆటోనగర్‌లోని చెప్పుల కంపెనీలో పనిచేస్తూ 2005 మే డే సందర్భంగా సిఐటియులో చేరారు. ఆటోనగర్లో యూనియన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అంతేకాకుండా చెప్పుల కంపెనీలలో పనిచేసే కార్మికులందరినీ సిఐటియులోకి తీసుకువచ్చారు. సిఐటియు పిలుపుమేరకు కార్మికనగర్-2లో తాను నివాసం ఉండే ప్రాంతంలో స్థానిక సమస్యలపై కషి చేశారు. స్థానికంగా రోడ్లు, విద్యుత్ సమస్యలు, బిల్లులు, ఎలిమెంటరీ స్కూలు, అంగన్వాడీ కేంద్రం లాంటి అనేక సమస్యలపై పనిచేశారు. క్రమంగా పార్టీ కార్యక్రమాల్లో



భాగస్వాములయ్యారు. డివైఎఫ్ఐ కార్యకలాపాల్లోనూ పాల్గొనే వారు. యువజన రంగంలో పనిచేస్తూ స్థానిక సమస్యలతోపాటు ప్రతి సంవత్సరం పెద్దఎత్తున యువతీ యువకులను సమీకరించి ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. 2006లో సిపిఎం సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం శాఖ కార్యదర్శి నుండి డివిజన్ కమిటీ సభ్యులుగా ఎదిగారు. పార్టీ కోసం, ప్రజల కోసం పూర్తి కాలం పనిచేయాలనే తలంపుతో 2014 నుండి పార్టీ పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారు. పార్టీ తరపున పంచాయతీ వార్డు సభ్యునిగా పోటీ చేసి కొద్ది తేడాతో ఓటమి చెందారు. పార్టీ పెనమలూరు మండల కార్యదర్శిగా తొమ్మిదేళ్లపాటు ఉన్నారు. ఆ తర్వాత జిల్లా కమిటీ సభ్యుని స్థాయికి ఎదిగారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, పేదల అభ్యున్నతి కోసం ఉద్యమించారు. ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించేవారు. సిఐటియు కష్ణాజిల్లా కమిటీ ఉపాధ్యక్షుడుగాను, మండల ప్రధాన కార్యదర్శిగానూ పనిచేశారు. తాడిగడప మున్సిపల్ కార్మికుల కార్మికులపై, ప్రజల సమస్యలపై ఎన్నోసార్లు ఆందోళనలు నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరిగిన సిపిఎం రాష్ట్ర మహాసభకు ప్రతినిధిగా హాజరయ్యారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు కార్మికులను సన్నద్ధం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, కానూరు కొత్త ఆటోనగర్‌లోని కంపెనీల యజమానులకు, బ్యాంకులకు సమ్మె నోటీసలు అందజేశారు. పలు ర్యాలీలు నిర్వహించారు. ముఖ్యంగా తాడిగడప మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడే నేతగా గుర్తింపు పొందారు.

- పంచకర్ల రంగారావు,
సిపిఎం కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు.

నేడు సంస్మరణ సభ

ప్రజాశక్తి-కంకిపాడు: సిపిఎం కష్ణాజిల్లా కమిటీ సభ్యులు, సిఐటియు పెనమలూరు మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు సంస్మరణ సభ బుధవారం ఉదయం 10.30 గంటలకు పెనమలూరు సెంటరులోని కిలారు అనిల్ ఎస్టేట్‌లో జరుగుతుంది. సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఖాసీం అధ్యక్షతన జరిగే ఈ సంస్మరణ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారు.

పంట కాల్వలకు నీరు విడుదల

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు ప్రధాన పంట కాలువ రెగ్యులేటర్ నుండి దిగువ గ్రామాల పంట కాలువలకు తాగు, సాగునీరును తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు మంగళవారం విడుదల చేశారు. స్థానిక రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గేట్లు తెరిచి నీటిని విడుదల చేశారు. అనంతరం 13వ నెంబర్ పంట కాలువలో అడ్డంకులను తొలగించడానికి ప్రోక్లైన్ తో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు ఇజ్జినేని శివాజీ, గంజాల సుందర్రావు, ఇరిగేషన్ ఎఇ విజయ్‌కుమార్, కోట రాంబాబు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, పెద్ది బాబురావు, బచ్చు వెంకటేష్,బచ్చు పూర్ణచంద్రరావు, చందు రామాంజనేయులు, పెద్ది బాబురావు, కేశవ్ పాల్గొన్నారు.



ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-చల్లపల్లి చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామనగరం ఘంటసాల రోడ్డు ప్రక్క పంటబోదు ఆక్రమణకు గురికావడంతో నీటి ప్రవాహం రాక రైతు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పొలాలకు నీరు అందక పంట పండక పోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి కొనసాగడంతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో రైతులు అభ్యర్ధన మేరకు మంగళవారం పంట బోదు ఆక్రమణలను తొలగించడంతో పంట పొలాలకు నీరు వెళ్లేందుకు సుగుమం కావడంతో రైతులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సుమారుగా ఈ పంట బోదు కింద 100 ఎకరాలు ఆయకట్టు ఉండగా, మిగిల భూముల పంపిణీలో 20 సెంట్లు చొప్పున లబ్ధి పొందిన చిన్న,, సన్న కారు రైతులు ఉన్నారు. గతంలో పొలాలకు నీరు నీరు అందక సాగుకు దూరంగా ఉన్న రైతులు భూమిని సాగు చేసుకున్నందుకు అవకాశం దక్కిందని ఆనందంతో ఇరిగేషన్, పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్లు అందజేత

ప్రజాశక్తి-పామర్రు: పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా జన్మదినాన్ని పురస్కరించుకుని మండల పరిధి కురుమద్దాలి ఎంపియుపి పాఠశాలలో విద్యార్థులకు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు 20వేల విలువ కలిగిన మిక్సి, స్టీల్ ప్లేట్లను వితరణగా అందించారు. అదే విధంగా అడ్డాడలోని అంగన్వాడీ కార్యాలయంలోని చిన్నారులకు,ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నాయకుడు కాటూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జామెంట్రీ బాక్స్ లను, పెన్నులను విద్యార్థులకు వితరణగా అందించారు.



నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-బంటుమిల్లి: కృత్తివెన్ను మండలం ఒంటిల్లులో బొమ్మిశెట్టి శ్రీను అధ్యక్షతన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మిశెట్టి శ్రీను, ఉపాధ్యక్షులుగా మల్లాడి నాగేశ్వరరావు, కార్యదర్శిగా కొప్పర్తి రమణరావు, ఉప కార్యదర్శిగా మోకా నాగార్జున, కోశాధికారిగా సీతాల నాగబాబు, సభ్యులుగా ఏమని వాసు, శరణం శ్రీను, తోట తాతాజీ, తిరుమాని ఏడుకొండలు, మాజేటి రాంబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి నాలుగు కోడ్‌లుగా విభజిస్తుందని, కార్మికులు దీని వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మలపాటి రవి, నరసింహస్వామి, బొమ్మిశెట్టి వెంకన్న, కనకేంద్రరావు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

5న కట్టలేరు వంతెన నిర్మించాలని ధర్నా : సిపిఎం

ప్రజాశక్తి - గంపలగూడెం: గంపలగూడెం కట్టలేరు వంతెనను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 5వ తేదీన ధర్నా చేపడుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన డివి కృష్ణ మాట్లాడుతూ 8 ఏళ్లుగా 20 గ్రామాల ప్రజలు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలకు పట్టడం లేదని విమర్శించారు. మండలంలోని పలు గ్రామాల్లో కిడ్నీ వ్యాధితో అనేకమంది బాధపడుతున్నట్లు తెలియజేస్తూ, గంపలగూడెంలో కిడ్నీ రోగులకు ప్రత్యేక ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. 5న జరగనున్న ధర్నాలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని డివి కోరారు. జిల్లా కమిటీ సభ్యులు గువ్వల సీతారామిరెడ్డి, మండల కార్యదర్శి మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, సిఐటియు కార్యదర్శి జె.వెంకటేశ్వరరావు, గుంటుపల్లి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి జగ్గయ్యపేట: రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి ఆల్ టైమ్ రికార్డులతో 'లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్' దూసుకుపోతుందని కళాశాల యాజమాన్యం చైర్మన్ రంగాపురం నరసింహారావు, సెక్రటరీ కరెస్పాండెంట్ పెనుగొండ వెంకట రాజీవ్, ప్రిన్సిపల్ తంగెళ్ల వెంకటేశ్వర రాజు తెలిపారు. విద్యార్థులను జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా సత్కరించారు. సన్మానం అనంతరం శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడారు. సీనియర్ ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో ఎం పి హెచ్ డబ్ల్యు (ఎఫ్), ఎం ఎల్ టీ, ఈ టీ, ఎల్ ఎం అండ్ డి కోర్సుల్లో ఆల్ టైమ్ రికార్డ్‌గా పి.రాణి - 952/1000, పి.సుస్మిత - 938/1000, కె.శైలజ - 923/1000, యు.క్రాంతి తేజ - 834/1000 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో ఈ చైతన్య - 475/500, డి త్రివేణి - 472/500, యు.ఉమ మహేశ్వర్ - 435/500, ఎల్.భువనేశ్వరి - 430/500 మార్కులు సాధించినట్లు యాజమాన్యం తెలిపింది.



ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల నిరసన

ప్రజాశక్తి - నందిగామ : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జర్నలిస్టులు నందిగామ ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ జర్నలిస్టులు నిరసన తెలిపారు. జర్నలిస్టులు ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమంజసం కాదని అభ్యంతరాలు ఉంటే చట్టపరంగా చూసుకోవాలని దాడులకు పాల్పడిన టిఆర్ఎస్ పార్టీ వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్టు నాయకులు తెలియజేశారు. నిరసన అనంతరం ఆర్‌డిఒ బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఆకుల వెంకటనారాయణ, సీనియర్ పాత్రికేయులు సంఘం నాయకులు శాఖమూరి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - తిరువూరు : క్షయ వ్యాధి లక్షణాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తిరువూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ రేష్మా బేగం అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తిరువూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విదార్థులకు క్షయ వ్యాధి లక్షణాలపై మంగళవారం అవగాహన కల్పించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం రావటం, రాత్రివేళల్లో చమటలు, కళ్లెలో రక్తం పడటం, ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది రావటం, బరువు తగ్గడం, మెడ మీద గడ్డలు ఉండటం వంటివి వస్తే క్షయ లక్షణాలుగా తెలిపారు.

కృష్ణా జలాల పైప్‌లైన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి : డి.వి.కృష్ణ

సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ



పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న డివి.కృష్ణ

ప్రజాశక్తి - ఎ.కొండూరు : కిడ్నీ ప్రభావిత ప్రాంతమైన ఎ.కొండూరు మండలంలోని అన్ని గ్రామాలకు ఇంటింటికి కులాయి ద్వారా కృష్ణా జలాలు వెంటనే సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జల జీవన్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని కోరారు. మంగళవారం ఆయన మండలంలోని కృష్ణా జలాల పైప్ లైన్ నిర్మాణ పనులు పరిశీలించారు. రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలో నిర్మితమవుతున్న కృష్ణా జలాల సంపును పరిశీలించి, గోపాలపురం గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న కృష్ణా జలాల ట్యాంకును సంపును పరిశీలించారు. అయితే ప్రభుత్వం చెప్తున్నట్టుగా 15 రోజుల్లో కృష్ణా జలాల నీటి సరఫరా కుళాయిల ద్వారా అందించటం సాధ్యం కాని పని అని ఆయన అన్నారు. దాదాపు మూడు నుంచి నాలుగు నెలల సమయం పడుతుందని ప్రభుత్వం మాత్రం పత్రికల్లో హడావిడి ప్రకటనలను ఇస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు. ఏ కొండూరు మండలంలో కిడ్నీ ఆసుపత్రిని నిర్మించి ప్రస్తుతం ఉన్న మినీ డయాలసిస్ సెంటర్‌లో డయాలసిస్ మిషన్లతోపాటు అదనపు మంచాలను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని వసతులతో కూడిన మరో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటి వరకు డయాలసిస్ చేపించు కుంటూ మరణించిన ఎస్టీ గిరిజన బాధితులకు మాత్రమే కాక కిడ్నీ వ్యాధితో మృతిచెందిన ఇతర కులాల్లో నిరుపేదలకు కూడా మట్టి ఖర్చులు ఇవ్వాలని కోరారు. పెన్షన్ రూ.10 వేల నుంచి 20 వేలకు పెంచాలని కోరారు. క్రియాటిన్ రెండు శాతం దాటిన కిడ్నీ బాధితులకు ఐదు వేల పెన్షన్‌ను మంజూరు చేయాలని డయాలసిస్ చేయించుకుంటున్న వ్యాధిగ్రస్తులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఒక్క కిడ్నీ బాధితులకు పోషకాహారాన్ని అందించడమే కాకుండా రేషన్ బియ్యానికి బదులుగా జొన్నలు రాగులు, సజ్జలు వంటివి అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పానేం ఆనందరావు, సిపిఎం నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెపై విస్తృత ప్రచారం



విజయవాడలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ముఠా కార్మికులు

ప్రజాశక్తి - విజయవాడ : ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ముఠా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మంగళవారం అన్నపూర్ణ థియేటర్- ఎన్టీఆర్ కాంప్లెక్స్ ముఠా సెంటర్ వద్ద సమ్మె ప్రాధాన్యతను వివరిస్తూ కార్మికులకు విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ సిఐటియు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. బ్రహ్మయ్య ఎం.సీతారాములు, సిహెచ్.నరసింహులు జి.వెంకటేశ్వరరావు (కొండ)లతోపాటు పెద్ద సంఖ్య ముఠా కార్మికుల పాల్గొన్నారు. హోటల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, ఈ.ఎస్.ఐ పి.ఎఫ్ సక్రమంగా అమలు చేయాలని, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని కోరుతూ బి.ఆర్ టి.ఎస్.రోడ్డు లోని నండూరి ప్రసాదరావు సి.ఐ.టి.యు కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు హోటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జగదీష్ ఎం.వి రమణ, కొండయ్య అప్పలరాజు పాల్గొన్నారు. **మైలవరం** స్థానిక బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో మంగళవారం జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు అగ్నిపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పి.నరసింహారావు, పి.అప్పారావు, మైలవరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ మండలం డివిఆర్ కాలని, అనాసాగరం యూపీహెచ్, గొళ్ళమూడి పిహెచ్ సి, లింగాలపాడు పీహెచ్సీ పి.హెచ్.సి. కమిటీల ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ లకి జులై 9న దేశవ్యాప్తంగా సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మంగళవారం సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ కమిటీ లీడర్స్ తిరుమలదేవి, వనజ, ఉమాదేవి, పాల్గొన్నారు. **మైలవరం :** 9న జరిగే సమ్మెకు మద్దతుగా మంగళవారం మైలవరం పంచాయతీ కార్యదర్శి రఫీకి సమ్మె నోటీసును అందజేశారు. ఈ నోటీసు అందజేసిన వారిలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎర్రంశెట్టి వీరమ్మ, ఉన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ :

42వ డివిజన్ క్లస్టర్ ఇన్చార్జి యేదుపాటి రామయ్య, డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, కమిటీ నాయకులతో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు మంగళవారం భవానీపురం హెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని 300 అండ్ 450 ఎస్ఎఫ్‌టి కాలనీలో, లలితా నగర్, ఇందిరా ప్రియదర్శిని కాలనీలో బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జి, కమిటీ సభ్యులు కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. **కంచికచర్ల :** కంచికచర్ల పట్టణ పరిధిలో గల చెరువు కట్ట బజార్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంగళవారం మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు లబ్దిదారులకు అందజేశారు. **వత్సవాయి:** పెనుగంచిప్రోలు గ్రామంలో వడ్డెరపల్లి, యాదవ బజార్, తూర్పు బజారు లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు.

జంగాలపల్లిలో కొండచిలువ సంచారం



ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని చంద్రగూడెం పంచాయతీ శివారు జంగాలపల్లిలో కొండచిలువ కనపడటంతో స్థానికులు భయ భ్రాంతులకు గురయ్యారు. ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంక్ సమీపంలో పాడుబడిన బావి ఉంది. ఆ బావి పక్కన చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఉన్నాయి. మంగళవారం ఉదయం ఆ చెత్తలోకి కొండచిలువ ప్రవేశించింది. గ్రామానికి చెందిన రైతు వేలుపకొండ ప్రసాద్ గేదెల పాలు తీసేందుకు వెళ్ళగా కొండచిలువ కనిపించడంతో ఒకసారిగా ఉలిక్కిపడి పెద్దగా కేకలు పెట్టాడు. సమీపంలో ఉన్న కొంతమంది గ్రామస్తులు బావి వద్దకు వెళ్లి కొండచిలువను గొడ్డలి, కత్తితో కొండచిలువను చంపారు. సుమారు 10 అడుగులు పొడవు, 15 కేజీల బరువు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి ఘటనలు ఎప్పుడూ జరగలేదని జనావాసాల మధ్య పాడుబడిన బావి ఉండటంతో పాటు, బావి వద్ద వ్యర్థాలు, చెత్తాచెదారం పడవేయడంతో విష పురుగులు చేరుతున్నాయని వీటివల్ల గ్రామస్తులకు ప్రాణహాని పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ సహకారంతో మండలంలోని గౌరవరం గ్రామస్తులకు గత 40 రోజుల క్రితం శంకర్ నేత్రాలయం విజయవాడ హాస్పటల్ లో శుక్లముల ఆపరేషన్ చేసిన వారికి మరల పరీక్షలు నిర్వహించి కంటి దృష్టికి సరిపడు కళ్ల జోడులను టిడి జనార్ధన్ చేతుల మీదుగా 55 మందికి అందజేశారు.

కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని చిట్టేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహూకరించారు. బ్యాంక్ మేనేజర్ నాగన్న కంప్యూటర్‌ను ప్రధానోపాధ్యాయులకు మంగళవారం సిబ్బందితో కలిసి అందజేశారు.

విరాళం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం స్థానిక అయ్యప్ప స్వామి పీఠం నిర్మాణం కోసం తిరువూరు నియోజకవర్గం టిడిపి నాయకులు వల్లభనేని గిరి బాబు (ఎన్ఆర్ఐ) రూ.లక్ష విరాళాన్ని మాచిన అరవింద్, పీఠం సభ్యుల అధ్వర్యంలో అందించారు.

గుంతలు పూడ్చివేత

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు బైపాస్ రోడ్డు గుంతలను పూడ్చుతామని ఉదయం హామీ ఇచ్చిన టిడిపి మండల అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య సాయంత్రానికల్లా కంకర 40 ఎంఎం వెట్ మిక్స్ తెప్పించి పనులు ప్రారంభించారు. అదే సమయంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడానికి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే తాతయ్యకు విషయాన్ని తెలుపగా వెంటనే ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బైపాస్ రోడ్డుకి వచ్చి టిడిపి నాయకులు మాదినేని విక్రమ్‌తో కలసి పనులను పర్యవేక్షించేవారు.

చెరువును తలపిస్తున్న ఆర్‌అండ్‌బి రహదారి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : విజయవాడ - విస్సన్నపేట ఆర్ అండ్ బి రహదారి రెడ్డిగూడెం మండల కేంద్ర శివారు గ్రామం కొత్త రెడ్డిగూడెం రామాలయం ఎదురుగా ఉన్న తారు రోడ్డు పాడైపోయి చెరువును తలపిస్తుంది. ఎంతో కాలంగా ఈ ప్రాంతంలో ఉన్న రోడ్డు పాడైపోయి రాత్రి వేళల్లో ప్రయాణం చేయాలంటే ఎంతో ఇబ్బందిగా ఉంటుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో రామాలయం ఉండటంతో ఆలయానికి వచ్చివెళ్ళే యాత్రికులకు అసౌకర్యంగా ఉంటుందని అంటున్నారు. ఇదే రోడ్డుపై కంకర, ఇసుకతో నిండిన బరువైన వాహనాలు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటుంటే ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఆరోగ్యకర సమాజానికి వైద్యులు కృషి చేయాలి



పామర్రులో...

ప్రజాశక్తి-పామర్రు: పేద గొప్ప తేడా లేకుండా అందరికీ సహాయం చేసే అవకాశం వైద్య రంగంలో వైద్యులకు ఉందని ఘంటసాల కళా పీఠం అధ్యక్షుడు కాటూరి మురళీకృష్ణ అన్నారు. డాక్టర్స్ డేని పురస్కరించుకుని కళాపీఠం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఎనిమిది మంది వైద్యులను సన్మానించారు. వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు టి.సూదేశ్‌బాబు, ఎ.నాగేశ్వరావు, మల్లిఖార్జునరావు, టి.నీలిమ, ఎస్.దీప్తి,



ఘంటసాలలో...

వైద్యుల దినోత్సవ వేడుకల్లో ప్రముఖులు

కె.రోషిని కె.కనక శ్రావణి, జి.అన్నపూర్ణలకు మెమెంటోలు అందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళా పీఠం కార్యదర్శి హేమంత్ రెడ్డి, సభ్యులు కొల్లబత్తులు సాల్మన్ రాజు, బొప్పన స్వర్ణలత, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

చల్లపల్లి: మండల పరిధిలోని పురిటిగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.విజయరావును ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ సమాజంలో ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యకరమైన జీవన విధానాలను కాపాడడంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పురిటిగడ్డ ప్రాథమిక కేంద్రంలో వైద్యునిగా నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ పిహెచ్‌సి పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు విలువైన సేవలందిస్తూ మన్ననలు పొందుతున్న డాక్టర్ కె.విజయరావు పనితీరు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఎన్.కమలాకరరావు, లోకేష్, రాజేశ్వరి, ఎల్.మాధురి తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: డాక్టర్స్ డే సందర్భంగా తోట్లవల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సాయి ప్రసన్న పీహెచ్సీ సిబ్బంది ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ డెంగ్యూ నివారణ మాసం సందర్భంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్లు అనిల్ కుమార్, రోహిణి, ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘంటసాల: ఘంటసాల గ్రామంలో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే సందర్భంగా ఘంటసాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్, డాక్టర్ టి.వెంకటేశ్వరరావుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శివకృష్ణ, పూర్ణచంద్రరావు, సీనియర్ అసిస్టెంట్ కుమార్, స్టాఫ్ నర్స్ రాణీ, ల్యాబ్ టెక్నీషియన్ దివ్య, ఫార్మసీ ఆఫీసర్ కృష్ణ, ఏఎన్ఎం మారతమ్మ, హెల్త్ అసిస్టెంట్ సిహెచ్.శ్రీనివాసరావు, ఎఫ్ఎన్‌ఓ రాజమ్మ పాల్గొన్నారు.



తోట్లవల్లూరులో...



ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాలి

హోమియో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి

ప్రజాశక్తి-గుడివాడ : వైద్య విద్యార్థులు నీతి నిజాయితీగా వుంటూ, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గురురాజు ప్రభుత్వ హెూమియో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి అన్నారు. సోమవారం రాత్రి జరిగిన డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియో మెడికల్ కాలేజీ 79వ వార్షికోత్సవ సభ వికెఆర్ విఎన్‌బి కళాశాల ఆడిటోరియంలో జరిగింది. తొలుత హోమియోపతి వైద్య పితామహులు డాక్టర్ హనీమన్‌కు, వైద్య కాలేజీ స్థాపకులు డాక్టర్ గురు రాజాకు పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ సమాజంలో వైద్యవత్తి చాలాగొప్పదని, అలాంటి వైద్య వత్తి ద్వారా ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. అనంతరం వైద్య విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సుశీల, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ గాయత్రి, తిర్జావ్, పెరిసిస్, సీనియర్ వైద్య విద్యార్థులు, హరికృష్ణ, ధ్యాన్ చంద్, చందన్, రామకష్ణ, సాయి వర్ధన్, సురేఖ, శ్రావణి, స్రవంతిలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

వంతెన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో పెనమలూరు మండలం, పోరంకి గ్రామం వద్ద బందరు కాలువపై వంతెన నిర్మాణం,అలగే ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సమీపంలో వంతెన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ సంబధిత అధికారులను సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో రహదారులు భవనాలు, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశమై పెనమలూరు మండలం, పోరంకి గ్రామం వద్ద బందరు కాలువపై వంతెన నిర్మాణం గురించి సమీక్షించారు. అలాగే ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సమీపంలో వంతెన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించారు. అలాగే బందరు కాలువ కట్టపై ఇరువైపుల ఉన్న ఆక్రమణలు, భూసేకరణ, పరిహారం, నిర్మాణానికి పట్టే సమయం తదితర అంశాలపై అధికారులతో చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు, రహదారులు భవనాలు ఎస్ఈ భాస్కరరావు, ఈఈ లోకేష్, కంకిపాడు మండలం తహసిల్దార్ గోపాలకృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవసరం మేరకే ఎరువులు వాడాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు: అవసరం మేరకే రసాయన ఎరువులు వాడాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జి రమేష్ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఆముదాలపల్లి, వేమండ గ్రామాలలో నిర్వహించారు, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రైతులు నారుమడి దశ నుండే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఆరోగ్యపరమైన పైరు కోసం, పంట దిగుబడి కోసం రసాయనిక ఎరువులను తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి దుర్గా నాగేశ్వరరావు, విఎఎలు సుశీల, దుర్గాప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐ మస్తాన్‌ఖాన్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: పోలీసు శాఖలో 43 సంవత్సరాలు అంకితభావంతో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ మస్తాన్‌ఖాన్‌కు మంగళవారం మహిళ పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వాస వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఉద్యోగ విధులలో బిజీగా ఉంటూ కుటుంబ సభ్యుల మధ్య తక్కువ కాలం గడుపుతూ ఎక్కువ సమయం విధులకు



కేటాయించి పోలీసు సేవలోనే నిమగ్నమైన మస్తాన్ ఖాన్‌కు ఇది పెద్ద ఊరట అన్నారు. ఇప్పటి నుంచి తను కుటుంబ సభ్యులతో జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అతి చిన్న వయసులోనే పోలీసు కానిస్టేబుల్‌గా ఉద్యోగాన్ని ప్రారంభించి ఎస్సైగా ఉద్యోగ విరమణ పొందిన మస్తాన్ ఖాన్ అనేక ఒడిదుడుకులను తట్టుకుని నిలబడ్డారన్నారు. ఉద్యోగ సమయంలో అవినీతికి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. ఎస్ఐ మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ తన తండ్రి పోలీస్ శాఖలో ఎస్పీ డ్రైవర్‌గా, ఎఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించారని, తను పోలీసు కావడానికి తన తండ్రి స్ఫూర్తి అని తెలిపారు.ఉద్యోగ విధులలో ఏనాడు రాజీ పడలేదన్నారు. పోలీసు సేవలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా తన వంతు కృషి చేశానని, ఉద్యోగం తనకు సంతృప్తిని కలిగించిందని అన్నారు. ఇప్పటివరకు తనకు సహాయ సహకారాలు అందించిన తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సైలు, మహిళ ఏఎస్ఐ బత్తుల రత్నకుమారీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి-గుడివాడ : విద్యాభివృద్ధిలో ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ అన్నారు. మంగళవారం స్థానిక ఐఎంఎ ఫంక్షన్‌హాల్‌లో బట్టు వెంకటరత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఎస్-సీ-2025 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బట్టు మనోరంజితం మెమోరియల్ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతిభ చూపిన మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించేందుకు బట్టు వెంకటరత్నం ఛారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. బట్టు వెంకటరత్నం మనోరంజితంలు ఉపాధ్యాయులు అయినప్పటికి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి వారికి ఉన్నత శిఖరాలు అందుకునేలా ప్రోత్సాహించారన్నారు. విద్యార్థులు నిర్ధేశిత లక్ష్యంతో ముందుకెళితేనే విజయాలు సొంతమవుతాయన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పరస్పర అవగాహనతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలన్నారు. ఉన్నత చదువులు చదివి మనదేశానికే సేవలు చేయాలన్నారు. హైకోర్టు న్యాయమూర్తి బట్టు దేవనంద్ మాట్లాడుతూ రాబోవు రోజులల్లో ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని




పురస్కారాలను అందజేస్తున్న కోన శశిధర్

సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 10వతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ.25వేలు, ఇద్దరు విద్యార్థులకు రూ.15వేలు, 10వేలు, 17 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున మొత్తం లక్ష 60వేలు విద్యార్థులకు ప్రోత్సహక బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా కలెక్టర్ బట్టు అంబేద్కర్, జిల్లా న్యాయమూర్తి గోపి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, ట్రస్టు చైర్మన్ బట్టు పద్మకుమారి, సభ్యులు బట్టు ప్రసన్నకుమారి, బట్టు ప్రశాంతి, బట్టు విజయలక్ష్మి, గంటా రమేష్‌మనోహర్, పి.వి.సత్యనారాయణ, జక్కుల విజయశేఖర్ పాల్గొన్నారు.

డిఇఇ సత్యనారాయణ సేవలు ప్రశంసనీయం : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఆర్డబ్ల్యూఎస్ శాఖపై నైపుణ్యం పట్టు కలిగిన అధికారి సత్యనారాయణ అని, ఆ శాఖకు ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అభినందించారు. సోమవారం సాయంత్రం అవనిగడ్డలోని రెవెన్యూ హాలులో అవనిగడ్డ సబ్ డివిజన్ ఆర్డబ్ల్యూఎస్ శాఖ డీఈఈ పి.సత్యనారాయణ ఉద్యోగ విరమణ అభినందన సభ నిర్వహించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సత్యనారాయణ విధి నిర్వహణలో పరిపూర్ణత సాధించిన ఇంజనీర్ అని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడైనా సమస్య ఉందంటే తక్షణమే వెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేసే వారన్నారు. గొల్లలమోదలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి డిఆర్డిఏ సహకారంతో కోటి



రూపాయలతో నిర్మించే ప్రాజెక్టుకు కీలక అంచనాలు తయారు చేశారన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ దంపతులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ తదితరులు ఘనంగా సత్కరించారు.

మహిళా ఇన్‌స్పెక్టర్‌కు అభినందన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గుడివాడ సిసిఎస్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఇంజరపు రమణమ్మ చేస్తున్న సేవలకు గుర్తింపుగా అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ చెన్నై భారతి విద్యా భవన్ మైలాపూర్‌లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి సేవారత్న అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు,



ఆమెను అభినందించి పోలీస్ శాఖ తరపున మరింత సేవ చేసి ఉన్నతమైన బిరుదులు పొందాలని సూచించారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: సన్ స్టార్ స్కూల్ నందు మంగళవారం మానవత స్వచ్ఛంద సేవ సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణోత్సవంను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులుగా బి కిషోర్ కుమార్ ,కార్యదర్శి హసీం బెగ్, కోశాధికారిగా ప్రసాదరావు, కోశాధికారి ప్రసాదరావు, ఉపాధ్యక్షులు అయ్యప్ప స్వామి, సంయుక్త కార్యదర్శి పీవీ ఫణి కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కష్ణ యూనివర్సిటీ ఉప కులపతి కే రాంజీ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు లంకి శెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ఎదగడానికి పేదరికం అడ్డు కాదు : జాహ్నవి

ప్రజాశక్తి-గంపలగూడెం : ఎదగడానికి పేదరికం అడ్డు కాదని ఇటీవల అంతరిక్షయారానికి ఎంపికైన తంగేటి జాహ్నవి పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మిశ చొరవతో జిల్లాలో ఉన్న న్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థిని లకు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఏపీసి జి మహేశ్వరరావు సమక్షంలో ఈ కార్యక్రమం స్థానిక కేజీబీవీ పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా జాహ్నవి మాట్లాడుతూ, తాను కన్న కలలు నెరవేరబోతున్నట్లు చెప్పారు. 2029 సంవత్సరంలో అంతరిక్ష యానం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిడిఓ విశ్వ భారతి,ఏ ఎం ఓ అశోక్, అసిస్టెంట్ ఏ ఎం ఓ శిరీష రెడ్డిగూడెం, గంపల గూడెం పాఠశాలల ప్రిన్సిపల్స్ మోదుగు శ్యా మల, మోక్షగుండం వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ :

విజయవాడ వన్ టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) క్వాంటం కంప్యూటింగ్ అల్గోరిథంలు మరియు అనువర్తనాలపై పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాన్ని కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం వారు, సిఎస్ఇ, ఎసిఇకె, జెఎన్‌టియు కాకినాడ విభాగంతో కలిసి వారం రోజుల పాటు జూలై 1 నుండి 5 వరకు కళాశాల ప్రాంగణంలో క్వాంటం కంప్యూటింగ్ అల్గోరిథంలు, అనువర్తనాలపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాము ప్రారంభించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చిత్తా అమర్ సుధీర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు మరియు అధ్యాపకుల సమగ్ర అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. క్వాంటం కంప్యూటింగ్ యొక్క ప్రాథమికాలు క్యూబిట్ సూపర్ పొజిషన్ డైరెక్ట్ నోటేషన్, కొలతలు క్వాంటం కేస్, సర్క్యూట్లు ఉత్పత్తులు.. మొదలైనవి నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లు, వరంగల్ నుండి డాక్టర్ పి.వెంకట సుబ్బారెడ్డి, డాక్టర్ యుఎస్ఎన్ రాజు,, డా.ఎ.వి.రమణ ప్రారంభించారు.

ఏడో రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ధర్నా చౌక్‌లోనే వాహనాలు మరమ్మతులు చేస్తూ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ (వెహికల్ డిపో మెకానికులు, పార్క్ సెక్షన్, వాటర్, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్) కార్మికుల సమ్మె మంగళవారం నాటికి ఏడవ రోజుకు చేరింది. వెహికల్ డిపోలో రోజు వారీ మరమ్మతులు చేసే వారి వాహనాలను ధర్నా చౌక్ వద్ద ఉంచి మరమ్మతు పనుల కష్టాలను చూపిస్తూ మెకానిక్స్ నిరసన తెలిపారు. వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తక్షణమే చర్చలకు పిలిచి తమ న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించాలంటూ కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన సమ్మెను పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చలు జరపాలని కోరారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలకు తెగించి కూడా మెకానిక్స్ పనులు చేయాల్సి వస్తోందని అన్నారు. నగర వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న సుమారు 600 టన్నుల చెత్తను చిలకలూరిపేట వద్ద ఉన్న నాయుడుపేట జిందాల్ కంపెనీకి 10 టైర్ల లారీల ద్వారా తరలించే క్రమంలో అనుకోకుండా బండి చెడిపోతే లోడుతోనే మరమ్మతు పనులు చేయాల్సి వస్తోందని అన్నారు. దీని వల్ల దెబ్బతిన్న చెత్త బండి అడుగు భాగంలో వ్యర్థాలు కారిపోతున్నా, దుర్గంధపూరిత వాతావరణంలోనే మెకానిక్‌లు, హెల్పర్లు పనులు చేయాల్సి వస్తోందని అన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోయే ప్రమాదం కూడా లేకపోలేదన్నారు. జీతాలు పెరిగేవరకూ అవసరమైతే మద్దతుగా పారిశుధ్య కార్మికులను కూడా మద్దతుగా సమ్మెలోకి దించుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షుడు ఎస్.జ్యోతి బాస్, నగర కోశాధికారి డి.స్టీఫెన్ బాబు, వెహికల్ డిపో మెకానిక్ సెక్షన్ బాధ్యులు దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, బాబురావు, పార్క్ సెక్షన్ బాధ్యులు టీ చిన్న, వెంకట్రావు, కుమారి, స్వరూప, వాటర్ సెక్షన్ బాధ్యులు దుర్గారావు, నారాయణ, నల్ల శీను, సైదులు, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్, విజయ లక్ష్మి, సేలం దాసు, వి.సాంబులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకవడంతో మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్ర మం తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు జరిగింది. మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు కార్మికులు మోహన్, వాసు, కందుల శ్రీను, గోపీచంద్, టి.నారాయణ, అబ్దుల్ కలాం, బాలస్వామి, నరసింహారావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



విజయవాడలో పనిచేస్తూ వినూత్న నిరసన తెలుపుతున్న కార్మికులు

రోడ్డు మరమ్మతులు చేయాలని నిరసన

నిరసనకారులను, సిపిఎం నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి - మైలవరం : అధ్వానంగా ఉన్న రహదారికి మరమ్మత్తులు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వెల్వడం అడ్డరోడ్డు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మైలవరం అయ్యప్ప స్వామి గుడి నుండి చంద్రాల వరకు ఆర్అండ్‌బి రహదారి, గణపవరం వెళ్లే రహదారి గోతులు పడి అధ్వానంగా ఉండటంతో పాటు నిత్యం గోతుల్లో పడి ప్రమాదాలు జరుగుతుండటంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్ఐ సుధాకర్ తన సిబ్బందితో ముందుగానే సంఘటన స్థలానికి చేరుకొని సిపిఎం మండల కార్యదర్శి సుధాకర్‌ను మైలవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల గురించి పోరాటం చేస్తుంటే అరెస్టులు తగదన్నారు. వెల్వడంనుండి చంద్రాల, గణపవరం వెళ్లే రహదారి ప్రమాదాలకు నిలయంగా మారిందని నిత్యం ఈ రహదారిపై వందలాది వాహనాలు, రాకపోకలు సాగిస్తూ ఉంటాయని గోతులుగా ఉన్న రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తుంటే పోలీసులు అరెస్టులు చేయటం దుర్మార్గమని అన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసులు ప్రజా గొంతుకను అనసాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వజ్రాల వెంకటరెడ్డి, సంధి పాము ఇస్సాక్, సురేష్, వెల్వడం, చంద్రాల గ్రామాలకు చెందిన వారు పాల్గొన్నారు.


సుధాకర్‌ను, ఆందోళన కారులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజా సమస్యలపై ఆందోళన చేస్తే సిపిఎం నాయకులు పై అక్రమ కేసులు పెడతారా అని సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ప్రశ్నించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అధ్వానంగా ఉన్న రహదారి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందన లేదన్నారు. మరల స్థానిక ప్రజలతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో సుధాకర్ మంగళవారం వెల్వడం అడ్డ రోడ్డు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టేందుకు వెళ్ళగా అప్పటికే మైలవరం ఎస్ఐ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని సుధాకర్ను మైలవరం స్టేషన్‌కు తరలించారని, ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టేషన్‌లోనే ఉంచి అక్రమ బైండోవర్ కేసు బనాయించారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా సిపిఎం మండల కార్యదర్శి పైపెట్టిన కేసును తొలగించాలని విజ్ఞప్తి చేశారు.



ఫెన్సింగ్ పోటీలకు మోక్షిత్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జాతీయ స్థాయి ఫెన్సింగ్ (కత్తిసాము) అండర్ 10 పోటీలకు కొండపల్లి డిఎవి స్కూల్ 3వ తరగతి విద్యార్థి గింజల మోక్షిత్ కార్తికేయ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మన్మోహన్ మంగళవారం తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల అండర్ 10 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో కష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన కార్తికేయ ఇపీ విభాగంలో తలపడి రజత పతకాన్ని చేజిక్కించుకున్నట్లు ప్రిన్సిపల్ మన్మోహన్ తెలిపారు. జులై 5 నుండి 8వ తేదీ వరకు మహారాష్ట్ర రాష్ట్రం నాసిక్‌లో జరుగబోయే పోటీల్లో కార్తికేయ ఆంధ్రప్రదేశ్ జట్టు నుండి ప్రాతినిధ్యం వహిస్తాడని ఆయన తెలిపారు. కార్తికేయ తండ్రి జానకి రామరాజు కొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడుగా చేస్తున్నారు.

కుమారుడిని హత్య చేసిన తండ్రి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తండ్రి చేతిలో కొడుకు హత్యకు గురైన సంఘటన మండలంలోని చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. సేకరించిన సమాచారం మేరకు మద్యానికి బానిసైన కొడుకు తన తల్లిదండ్రులను చిత్ర హింసలు పెట్టేవాడు. గత కొంతకాలంగా మద్యం మత్తులో తల్లిదండ్రులను కొడుతూ ఇబ్బం దులకు గురిచేస్తున్న కొడుకు గోళ్ళ వెంకటనారాయణ (35) వికృత శ్రేష్ఠలతో విసిగి పోయిన తల్లి దండ్రులు సోమవారం రాత్రి 10 గంటల సమయంలో బాగా మందుతాగి గొడవ చేయటంతో ఈ సందర్భంలో తండ్రి గోళ్ల కృష్ణ చెక్క మొద్దుతో కొడుకును కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు వెంకటనారాయణకు వివాహం జరిగి సుమారుగా 15 సంవత్సరాలయ్యింది. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. 5 సంవత్సరాల క్రితం భార్య కృష్ణ కుమారి వెంకట నారాయణకు దూరంగా ఉంటోంది. మృతుని తల్లి గోళ్ళ నాగేంద్రమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం ఉద్దేహాన్ని బంధువులకు అప్పగించారు.



వృద్ధురాలు హత్య

ప్రజాశక్తి - జి.కొండూరు : మండలంలోని చెవుటూరు గ్రామంలో మంగళవారం అదే గ్రామానికి చెందిన ఉమ్మడి హైమావతి (65)ని గుర్తుతెలియని వ్యక్తులు తలపై కొట్టి ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... చెవుటూరు గ్రామానికి చెందిన ఉమ్మడి చలపతి (70)ఆయన భార్య హైమావతి (65) గ్రామంలోనే వ్యవసాయం చేస్తూ పశువులను పోషించుకుంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. కొన్నేళ్ల క్రితం ఈయన పెద్ద కుమారుడు మృతిచెందారు. రెండో కుమారుడు పొరుగు గ్రామంలో ఉపాధి నిమిత్తం తరలి వెళ్లారు. హైమావతి తమకు చెందిన పొలంలోనే వ్యవసాయ పనులు చూసుకుంటూ తమ పశువులను మేపుకుంటూ ఉంటుంది. ఈ క్రమంలో మంగళవారం పశువులను మేపుకొరకు వెళ్ళగా గుర్తుతెలియని వ్యక్తి ఆమె తలపై కొట్టి ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేశారు. సమీపంలో ఉన్న పశువుల కాపరులు రైతులు చూసి అక్కడికి చేరుకునే క్రమంలో హంతకుడు పరారయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వటంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. వృద్ధురాలి హత్యకు ఆస్తి తగాదాలే ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీనిపై జి.కొండూరు పోలీసులు 307 సెక్షన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విద్యుదాఘాతాకానికి యువకుడు మృతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం తాపీ వర్కర్ యూనియన్ ప్రెసి డెంట్ మర్రిబోయిన అప్పారావు తనయుడు మర్రి బోయిన మణికంఠ (32) సోమవారం విద్యుద్ఘాతానికి మృతి చెందగా ఆయన మృతదేహానికి విస్సన్నపేట మండల తాపీ వర్కర్ వర్కర్ యూనియన్ నాయకులు ఘన నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు పిల్లి నరసింహారావు పి.అప్పారావు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు యూనియన్ నాయకులు పోతురాజు శ్రీనివాసరావు గంజనబోయిన రాము సిఐటియు మండల సెక్రెటరీ ఎస్‌కె భాష, ఆశ వర్కర్ యూనియన్ నాయకులు చిలకమ్మ, తిరుపతమ్మ మణికంఠకు నివాళు లర్పించారు.



సిగాచి ఫార్మా ప్రమాదంలో ప్రేమ జంట మృతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : తల్లిదండ్రులు వారి ప్రేమను అంగీకరించలేదు. అయినా పోరాడి ఎంఎల్ఎ సాయంతో ఇరుకుటుంబాల పెద్దలను పెళ్లికి ఒప్పించారు. కానీ వారు పనిచేస్తున్న హైదరాబాద్‌లోని పాశామైలారంలోని సిగాచి ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. దీంతో **విస్స**న్నపేట మండలం పుట్రేల గ్రామం దక్షిణ మాలపల్లిలో విషాదం చోటుచేసుకుంది. పుట్రేలకు చెందిన శ్రీరమ్య కడప జిల్లా జమ్మలమడుగుకి చెందిన నిఖిల్ రెడ్డి ప్రేమించుకుని పెళ్లికి సిద్ధమయ్యారు. ఇరు కుటుంబాల వారు అంగీకరించకపోవడంతో శ్రీరమ్య ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావును కలిసింది. దీంతో ఎంఎల్ఎ ఇరు కుటుంబాల వారిని శ్రీరమ్య వివాహానికి ఒప్పించారు. శ్రీరమ్య, నిఖిల్‌ని ఎంఎల్ఎ ఇంటికి పిలిపించి నూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీరమ్య నిఖిల్ వివాహానికి సిద్ధమవుతున్న తరుణంలో ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారనే వార్త ఆ కుటుంబాల్లో విషాదం నింపింది. ఎంఎల్ఎ సోషల్ మీడియాలో తన విచారాన్ని వ్యక్తం చేశారు. శ్రీరమ్య మృతదేహాన్ని పుట్రేల తీసుకువచ్చేందుకు ఎంఎల్ఎ సహకరించారు.